జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 29 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 143 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:03 AM , సూర్యాస్తమయం : 06:48 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జీలు

**సుప్రీం సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదం**

హైదరాబాద్,జులై28(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు

మిగతా1 2లో..

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

- కార్యకర్తలతో కలిస సమావేశాలు
- జూలై 31నుంచి ఆగస్టు 6వరకు పర్యటనలు

హైదరాబాద్,జులై28(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన

మిగతా 2లో..

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు
# నిదర్శనం

### మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది

- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్

**ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారానాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పార్లొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు.**

న్యూఢిల్లీ,జులై28(ప్రజాజ్యోతి): పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు- బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-

మిగతా 2 లో..



## బనకచర్ల పనులు చేపట్టలేదు

**రాజ్యసభలో కేంద్రం వెల్లడి**

న్యూఢిల్లీ,జులై28(ప్రజాజ్యోతి): పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ- రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు- తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## శాశ్వత నివాసంతోనూ
# స్థానికత

**100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట**
**ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై హైకోర్టు కీలక తీర్పు**

హైదరాబాద్, జులై28(ప్రజాజ్యోతి): ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తాత్కాలిక తీర్పును ఇచ్చింది. కేఎన్‌ఆర్‌యూహెచ్‌ఎస్ కౌన్సెలింగ్




దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్‌లో చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించింది. జూలై 30వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగియనుండటంతో హైకోర్టు ఈ కీలక తీర్పు నిచ్చింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. కాగా, జూలై 15వ తేదీన విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

## స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్..

- సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్
- బిఆర్‌ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

హైదరాబాద్,జూలై28: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్‌ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్‌ఎస్ రాజకీయంగా వాడుకోలేదని




మిగతా 12 లో..

## ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా
# దివ్య దేశ్‌ముఖ్

- ఫైనల్లో కోనేరు హంపి ఓటమి
- అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై28(ప్రజాజ్యోతి): ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు.



మిగతా 2 లో..

## కాశ్మీర్‌లో భారీ..
# ఎన్‌కౌంటర్

- పహల్గామ్ ఉగ్రవాదుల హతం
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టిన బలగాలు



శ్రీనగర్,జూలై28(ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్‌ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది.

మిగతా 12 లో..

## మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

**కులగణన అంతా తప్పల తడక రాబోయే ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు**

హైదరాబాద్,జులై28(ప్రజాజ్యోతి): మోడీని న్వర్టెడ్ బీసీ అని రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఐ

మిగతా 12 లో..

## జూరాల 12 గేట్లు ఎత్తివేత

గద్వాల,జులై28(ప్రజాజ్యోతి):: జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలాశయానికి ఇన్ ఎ÷-లో1,00,257 వేల క్యూసెక్కులుండగా ఔట్ ఎ÷-లో 92,556 క్యూసెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 12 గేట్లు- ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.816 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ 317.170

మిగతా 12 లో..



## కోటి పరిహారం
# ఎక్కడ?

- యాజమాన్యాన్ని కాపాడుతున్న రేవంత్ రెడ్డి?
- ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..?
- సిగాచీ కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి?
- ప్రమాద బాధిత కుటుంబాలకు అందని సాయం
- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
- కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌లో హరీశ్‌రావు నిరసన

సంగారెడ్డి,జూలై28 : సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి

మిగతా 2 లో..

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి
# పెద్దపీట

**ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు**
**అధికారులతో సమీక్షలో మంత్రులు తుమ్మల, జూపల్లి**



హైదరాబాద్,జులై28(ప్రజాజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో ,

మిగతా 2 లో..

# సంపాదకీయం

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి
# పెద్దపీట



మొదటిపేజీ తరువాయి..

టెంపుల్ టూరిజంలను అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటు-లోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జీలు

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

## కోటి పరిహారం
# ఎక్కడ?



మొదటిపేజీ తరువాయి..

పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

## ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

హైదరాబాద్,జులై28(ప్రజాజ్యోతి): దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గంచెరువు తీగల వంతెన అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంద్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేం దుకుయత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

**సర్టిఫికెట్లు పోయినవి**


సుల్తానాబాద్ మండలం నీరుకుల్లా గ్రామానికి చెందిన అడ్డగుంట వైష్ణవి S/o రామకృష్ణ కాగా వైష్ణవి చెందిన టెన్త్ క్లాస్ మెమో, టి సి, స్టడీ సర్టిఫికెట్లు కరీంనగర్ నుండి సుల్తానాబాద్‌కు బైక్ మీద వస్తుండగా ఎక్కడో పడిపోయాయి, ఎవరికైనా దొరికినట్లయితే **9963865462** నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాను.

## ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా
# దివ్య దేశ్‌ముఖ్

మొదటిపేజీ తరువాయి..

దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైనల్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు %+వీ% నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపూర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది.

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు
# నిదర్శనం



మొదటిపేజీ తరువాయి..

బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పునిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు.

**CHANGE OF NAME**

I, **SHINGREDDIWAR PRANAYA NARAYAN W/O SAMA VIPUL REDDY (Old name)** born on 02-08-1996 at Adilabad hereby changing my name and henceforth in future I would be known as **SAMA LASYA REDDY W/O SAMA VIPUL REDDY (New Name)** R/o H.No. 1-1-45/B/70, old housing board colony, Adilabad -504001, Telangana.

**DECLARANT.**
**SAMA LASYA REDDY**
**W/O SAMA VIPUL REDDY**

**Place: Adilabad**
**Date: 28-07-2025**

## గడువు చెల్లిన ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

**– కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 28, (ప్రజాజ్యోతి) :** సారంగాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, రసీదు పుస్తకాలు తదితరాలను పరిశీలించారు. వానాకాలం సాగు సమయంలో రైతులకు ఎరువులు, విత్తనాల అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు సరిపడే నిల్వలు ఉండేలా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. రైతులను మోసం చేసే చర్యలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన, నాణ్యతలేని ఎరువులు లేదా విత్తనాల విక్రయిస్తే సంబంధిత విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ విజన్ సంస్థ ద్వారా ఆర్థిక చేయూత



**లక్ష్మణ చంద, జూలై 28 (ప్రజాజ్యోతి) :** వరల్డ్ విజన్ ఇండియా సంస్థ ద్వారా సోమవారం రోజున కొడమంచి గంగామణి వారి కుటుంబానికి వ్యాపార నిమిత్తం ఫ్యాన్సీ, స్టీల్ సామాన్లకు 25 వేల రూపాయలు విలువ చేసే ఈ ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎంపీడీవో రాథోడ్ రాధ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ వరల్డ్ విజన్ సంస్థ అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులు అభివృద్ధికి, పిల్లల చదువుల కోసం వినియోగించుకొని అందరిలో మార్గదర్శకంగా ఉండాలని వారికి సూచించారు. నిరుపేదల కోసం వరల్డ్ విజన్ సంస్థ అందించిన ఈ సహాయానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ బ్రహ్మన్న, కోఆర్డినేటర్ అరుణ్, వాలంటీర్లు సుమలత, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరిస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు ప్రారంభమయ్యే వరకు అయోమయమే

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 28, (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ ఊరిస్తూ జాప్య మవుతుంది. గత సంవత్సరకాలంగా స్కూల్ అసిస్టెంట్ లకు పిజి గ్రేడ్ 2 పదోన్నతుల ప్రక్రియ ఎప్పటికప్పుడు అయిపోతాయంటునే ఆగి పోతున్నాయి. ఉన్నత పాఠశాలల నిర్వహణను పటిష్టం చేస్తు ఉత్తమ మైన విద్యనందివ్వడాని ఈ ప్రమోషన్ లు దొహదమవుతాయని ప్రభుత్వం పదోన్నతులకు మెగ్గుచూపింది. కాని అనివారకారణాలవలన ఈ తంతు సంవత్సర కాలంగా ముందుకు సాగడం లేదు .పాఠశాలలు పునః ప్రారంభమైన మెదట్లో ఈ ప్రక్రియను వేగవంతం చేశారు రేపు మాపు పూర్తవుతుందని సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొట్టిన సాంకేతిక కారణాలతో వాయిదా పడ్డాయి.పిజీ హెచ్ ఎం ల పదోన్నతులు జోనల్ స్థాయి కావడంతో కొంత మేర జాప్యం తప్పడం లేనట్లు తెలుస్తోంది. గతంలో ప్రమోషన్ పొందిన వారు తమ సొంత జిల్లాలను వదిలి పొరుగు జిల్లాల్లో ప్రమోషన్ పొందారు .ప్రస్తుతం బదిలీలు లేకుండానే పదోన్నతులు కల్పిస్తే వారికి నష్టం కలిగి జూనియర్లు సొంత జిల్లాలోనే పదోన్నతి పొందుతారని సీనియర్ల అభ్యంతరం. బదలీల తరువాతే ప్రమేషన్లు కల్పించాలని వారి అభ్యర్ధన. నష్ట పోతామని భావించి న్యాయం చేయాలని సీనియర్ హెచ్ఎంలు కోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయక ముందే కోర్టును ఆశ్రయించడం సమంజసం కాదని కోర్టు వారి వాజ్యానికి స్పష్టతనిచ్చింది. తాజాగా సోమవారం పదోన్నతుల ప్రక్రియకు సి ఎం ఆమోదం తెలిపి సంబంధిత దస్త్రం పై సంతకం చేశారని వార్త పత్రిక ల ద్వారా తెలిసింది. ఇక పదోన్నతుల ప్రక్రియ వేగవంతమవుతుందని ఉపాధ్యాయుల్లో చర్చనీయాంశమైంది కాగా ఈ పదోన్నతులు ఆడహక్ పద్ధతిని ఇస్తే సమంజసమని పలువురు సీనియర్ ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. ప్రధాన ప్రక్రియలో చేర్చనట్లయితే మళ్లి కోర్టును ఆశ్రయిస్తామని అభిప్రాయపడుతున్నారు.ఈ ప్రక్రియ ప్రారంభమై కొనసాగే వరకు అంతా అయేమయమేనని పలువురంటున్నారు. ఏది ఎమైన పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైతే పదోన్నతి పొందిన వారికి న్యాయం చేకూరడం కాకుండా పాఠశాల పాలన గాడిన పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందించటమే ప్రభుత్వ లక్ష్యం

**– నూతన కార్డులు పేదలకు వరం – కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 26, (ప్రజాజ్యోతి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని కౌట్ల గ్రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. సారంగాపూర్ మండలంలో 1425 కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 10,325 కార్డులు మంజూరయ్యాయని పాటు 2000 పైగా రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలన్న ప్రభుత్వ సంకల్పం అభినందనీయం అన్నారు. రేషన్ కార్డులు లేక ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రానివారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూలై 28 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం సోయినూర్ గ్రామానికి చెందిన ఆడే శంకర్ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం దాంపూర్ గ్రామానికి చెందిన కార్పేత శారదాబాయి తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన పుప్పాల వేణుగోపాల్ 2023 సంవత్సరంలో ఎస్ డి ఎఫ్ విధుల క్రింద నిర్మించిన సిసి రహదారి సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం గిరవెల్లి గ్రామానికి చెందిన దువ్వుట నానయ్య తన పేరిట గల అసైన్డ్ పట్టా భూమిని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటామని చెబుతున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం ఇందాపూర్ గ్రామానికి చెందిన దుర్గం గంగుబాయి తనకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన బామ్నే యశోద తన భర్త మరణించినందున వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండల కేంద్రానికి చెందిన అనంతుల విజయ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన బొమ్మిన సత్యనారాయణ తన పేరిట గల పట్టా భూమిలో కొంత భూమి జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోయానని, ఇందులో కొంత భూమికి సంబంధించి నష్టపరిహారం రాలేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన ఇందూరి లక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి




**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూలై 28 ప్రజాజ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు, 10 నెలల కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని వెంటనే వంటకు అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగానే సరఫరా చేయాలని, కొత్త మెనూకి అనుగుణంగా అదనపు బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా సీపీఎం పార్టీ నాయకులు దుర్గం దినకర్ ముంజం ఆనంద్ కుమార్ తమ పూర్తి మద్దతు సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్రంగి శారద పాగిడి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అవసరమైన గ్యాస్,ను సబ్సిడీలు ప్రభుత్వమే ఇవ్వలన్నారు ఈ.ఎస్.ఐ పి.ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు నెలల పెండింగ్ వేతనాలు, 10 నెలల కోడి గ్రుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం బిల్లుల నిర్వహణను యుకుబేర్ నుండి మినహాయించాలి. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన గ్యాసన్ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలి. కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలి.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10,000/ ల వేతనం పెంచి అమలు చేయాలి.మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణ ఆపాలి.నగదు బదిలీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి కార్మికులుగానే కొనసాగించాలనీ డిమాండ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై 6వ తేదిన విద్యాశాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన పాత్రికేయులు

**బెల్లంపల్లి,జూలై 28 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా ఉంటూ అనునిత్యం తాజా సమచాచారం తో వార్తలను సేకరించి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేస్తూ, అనేక రకాల వార్తలను సేకరించి, నిజాన్ని నిర్భయంగా చూపెడుతూ, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ప్రజా సమస్యలను ఇటు పాలకులకు, అటు అధికారులకు చేరే విధంగా, ప్రజా సమస్యల పరిష్కారానికి పాత్రికేయులగా కృషి చేస్తున్న రిజిష్టర్ నెంబర్ 122/2024 తాండూర్ ఐబి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కి ప్రభుత్వం నుండి స్థలం కేటాయించగలరని తహశీల్దార్‌కి వినతి పత్రంను అందజేసిన తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రంగ సాగర్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, కోశాధికారి బోరెం శివ శంకర్ తదితరులు పాల్గొనారు.



# కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**



**వాంకిడి, జులై 28 (ప్రజాజ్యోతి) :** కొమరం భీం జిల్లా. రెబ్బెన మండల కేంద్రంలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారి ఎంపీ లాడ్స్ కేంద్ర ప్రభుత్వ నిధులచే నిర్మించిన హైమాస్ లైట్లను ప్రారంభించిన కేసరి ఆంజనేయులు గౌడ్. పార్లమెంటు కో కన్వీనర్ కొలిపాక కిరణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి పథకాల ద్వారా కేంద్రం నుండి ఇచ్చిన నిదులు ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు 420 అమలు కాని ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోవడం లేదని కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి 56 శాతం ఉన్న బీసీల్లో ముస్లింలను కలిపి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని వృద్ధులకు నెలకు 4000 పెన్షన్ మహిళలకు నెలకు 2500. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగుల జాబ్ క్యాలెండర్ ఏమైంది అని. నిరుద్యోగులకు 4016. రైతులకు ఎకరాకు 15000 కౌలు రైతుకు 15000 విద్యార్థులకు స్కూటీలు. రైతు భరోసా ఎకరాకు 15000. కౌలు రైతులకు 15000 ఇస్తానని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ. జిల్లా నాయకులు గోలెం తిరుపతి. మండల అధ్యక్షులు రాంబాబు. ప్రధాన కార్యదర్శి మల్లేష్. మండల మధుకర్. వెంకట్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక పథకాల అమలులో వేగం పెంచాలి

**– క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలి – కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 26, (ప్రజాజ్యోతి) :** ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాల అమలు పక్కాగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం ప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎరువులు-విత్తనాల దుకాణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల జారీ, వనమహోత్సవం, ఫీవర్ సర్వేలు, వెటర్నరీ క్యాంపులు, పీఎం ఆవాస్ యోజన వంటి కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. బాధితులకు వెంటనే వైద్యం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓపి రోగికి జ్వరాల పరీక్షలు చేయాలని, ముందస్తు వైద్యం అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం స్కూల్ డే నిర్వహించాలని, వంటకాలు మెనూ ప్రకారం తయారవుతున్నాయా, కూరగాయల నాణ్యత, వంట సరుకుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతున్నదని, గ్రౌండింగ్ ప్రక్రియను మరింత ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నర్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఆద్యుక్షులుగా వడ్డీ జనార్ధన్ నియామకం

**– జాతీయ ఆద్యుక్షుడు పాండురంగ్ నర్వాడే చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**






**జైనూర్ జూలై 28 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ భవన్ యందు నర్వాడే గ్లోబల్ మానవ హక్కుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆద్యుక్షులుగా వడ్డీ జనార్దన్ గారిని నియమించడం జరిగింది వారికి జాతీయ ఆద్యుక్షుడు పాండురంగ్ నర్వాడే, జాతీయ కార్యదర్శి బుద్ధరావు చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది అనంతరం రాష్ట్ర ఆద్యుక్షుడు వడ్డీ జనార్దన్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో రాష్ట్ర ఆద్యుక్షులుగా నియమించారు ప్రజలకు అన్ని విధాలుగా అండగా వుంటూ సామాజిక సేవ చేస్తూ ప్రజలలో నర్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ సంఘానికి మంచి పేరు తెస్తాను అని అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర సంఘం నాయకులు జగ్గే రావు కుంరా పార్వతి రాము జిల్లా ఆద్యుక్షులు దశవంత్ రావు లింగు సోము సోనేరావు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలో శ్రావణమాస శోభ....



**వాంకిడి, జులై 28 (ప్రజాజ్యోతి) :** మండల కేం ద్రంలోని శివకేశవ ఆలయంలో, హనుమాన్ మం దిలలో పవిత్రమైన శ్రావణ మాస సందర్భంగా భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేపడు తున్నారు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి, ఈ సందర్భంగా శివకేశ ఆలయ ప్రధాన అర్చకుడు మనోజ్ దేశ్ పాండే శ్రావణమాస విశిష్టతను గురించి తెలియజేస్తూ కుటుంబ సమైక్యతకు, మహిళల సౌభాగ్యానికి, సహోదరుల అనుబంధానికి, భక్తిశ్రద్ధలకు నూతన శక్తిని అందించేదే శ్రావణమాసం అని, వర్షాలు కురుస్తూ ప్రకృతి ని పునర్జీ రింప చేసినట్లే హృదయాలు భక్తితో నిండిపోయే మోసమే శ్రావణమాసం అని ఆయన వివరించారు, ప్రతిరోజు అర్చన, అభిషేకాలతో పూజలు నిర్వహిస్తున్నామని పూజారి దేశ్ పండే తెలిపారు..

### మహిళల సౌభాగ్యానికి ప్రతీక శ్రావణమాసం..

**అర్షకుడు మనోజ్ దేశ్ పాండే...**



మహిళ సౌభాగ్యానికి ప్రతిక శ్రావణమాసమని అర్చకుడు మనోజ్ దేశ్ పాండే తెలిపారు, ఈ మాసంలో నాగుల పంచమి, వరలక్ష్మీ వ్రతం, రాఖీ పూర్ణిమ, సంకటహర చతుర్థి, శ్రీకృష్ణ జన్మాష్టమి, పొలాల అమావాస్య, గౌరీ వ్రతం, వినాయక చవితి పండుగలు జరుపుకుంటారని తెలిపారు, ఈ మాసంలో సోమవారం, శనివారం, ఉపవాస%ళి% ఉంటే ఎంతో మంచిదని ఆయన తెలిపారు, భక్తితో దేవదేవులను ఆరాధించి, కొలిస్తే కొంగు బంగారమై భక్తులను ఆదుకుంటారని సూచించారు,.

## భక్తి శ్రద్ధలో గోదాదేవి తిరునక్షత్రం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 28, (ప్రజాజ్యోతి) :** గోదాదేవి తిరునక్షత్ర ఉత్సవ వేడుకలు సోమవారం పట్టణంలోని అలిమేలు మంగా దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మ వారికి స్నపన తిరుమంజనం చేసి సామూహిక అష్టోత్తర పూజను జరిపించారు.ఆండాళ్ తల్లి చెప్పిన తిరుప్పావై సేవాకాలం ,తిరుప్పళ్లియెచ్చిని అనుసంధానం చేశారు .భగవంతుని యందు భక్తి కలిగి వుంటే ఆయననే సొంతం చేసుకోవచ్చని అమ్మ నిరూపించిందని పండితులు రామకన్నన్ వివరించారు.1500 వందల సంవత్సరాల క్రితం అమ్మ చెప్పిన తిరుప్పావై ఈ రోజుకు నిత్య నూతనమై విరాజిల్లుతుందన్నారు .సంప్రదాయంలో 12 మంది ఆళ్వారులలో ఒకరైన గోదాదేవి ప్రతి శ్రీ వైష్ణవ ఆలయంలో కొలువై వుంటుందన్నారు .ఆమే ఆదేశించి అచరించిన మార్గంలో నడిస్తే లోకమంతా సుభిక్షమవుతుందని వివరించారు.అనంతరం కీర్తనలలో అమ్మవారి పల్లకీ సేవను బాలాజీ వాడలో నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున మంగళ హరతులో అమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యకమంలో ధనాని వాల పరివారం దేవరకోట మాజీ ఛైర్మన్ ప్రముఖ వ్యాపారి ఆమేడ శ్రీధర్ , పూసాల శ్రీకాంత్ ,విజయలక్ష్మి ,పద్మ ,గంధం సూదాకర్, రాజశేఖర్ ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్‌లో ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన





మల్దకల్ జూలై28(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రము లో సోమవారము ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన చేసి,బడికి రాని బడి బయట పిల్లలను,తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వినోద్ కుమార్, అంజనేయులు, వైష్ణవికార్తీక్, రేణుక, తిమ్మప్పల ఇండ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.సురేష్ గారు, ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు ఎస్ఐ కేశవరావు, లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి రవి, కానిస్టేబుల్ రాజు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ సరాగిణి, పాఠశాల ఉపాధ్యాయులు, రాజేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: అదనపు జిల్లా కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రజావాణికి 46 దరఖాస్తులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై28: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 69 దరఖాస్తులు





గద్వాల జూలై28(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు లకు అర్జీలు సమర్పించారు. కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు







విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూలై 28 మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేస్తున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం ధర్మాపూర్ లోని అల్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించనున్న జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు వచ్చిన సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని తెలంగాణ చౌరస్తా లో జరిగిన కార్యక్రమంలో సీఎం కు ఎమ్మెల్యే చిత్రపటానికి విద్యార్థులు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మల్లు నరసింహారెడ్డి మాట్లాడుతూ చదువును మించిన సంపద ఏది ఉండదని ఎలాంటి సంపద అయినా ఏదో ఒకరోజు నాశనం అవుతుందని కేవలం ఒక్క చదువు మాత్రమే చిరస్థాయిగా నిలిచిపోయే ఆస్తి అని ఆయన తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎమ్మెల్యే విద్యావంతుడు కాబట్టి విద్య యొక్క ఆవశ్యకత తెలుసు కాబట్టి చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అందుకే మహబూబ్ నగర్ లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మంచి సుపరిపాలన అందిస్తునే మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజ్ కళాశాల ను అలాగే ముఖ్యమంత్రి ఒప్పించి ఐఐఐటి కళాశాల ను మహబూబ్ నగర్ కు మంజూరు చేయించారని ఇప్పుడు మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అన్ని విధాలా కృషి చేశారని , ఎమ్మెల్యే విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్. గోపాల్ యాదవ్. రాఘవేందర్. రాజు సిజె బెనహార్ సాయిబాబా, రాములు యాదవ్ అజ్మత్ అలి అవేజ్. నాగరాజు. అలీం. దోమ పరమేశ్వర్ ఇసా ఆమోది విద్యార్థి సంఘాల నాయకులు ఆయేషా సంతోష్ సురేష్ మహ్మద్ ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని చేనేత కార్మికుల రుణ మాఫీకి ప్రతిపాదనలు పంపిన జిల్లా కమిటీ



వనపర్తి ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి): జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి, 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. 2017 ఏప్రిల్ నుండి మార్చి 2024 మధ్య కాలములో చేనేత రుణాలు తీసుకున్న 252 కార్మికులకు సంబంధించిన రుణాలు రూ. 2,04,32,800 లను మాఫీ చేసేందుకు కమిటి ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇదే కాలంలో చేనేత రుణాలు పొంది మొత్తం రుణం తిరిగి చెల్లించిన 86 మంది కార్మికులకు సైతం రూ. 49,67,800 లు రుణమాఫీ చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించారు. ఏప్రిల్ 1, 2017 నుండి మార్చి 2024 మధ్య కాలంలో చేనేత రుణాలు తీసుకొని తిరిగి చెల్లించి న కార్మికులు ఇంకా ఎవరైనా ఉంటే వారికి సైతం వారు తీసుకున్న రుణానికి అనుగుణంగా రూ. ఒక లక్ష వరకు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, రుణాలు తీసుకొని బ్యాంకులకు పూర్తిగా చెల్లించిన వారి వివరాలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎ.డి హ్యాండ్లూమ్ గోవిందయ్య ను ఆదేశించారు. ఈ సమావేశంలో చేనేత శాఖ డి.డి.పద్మ, ఎ.డి గోవిందయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్.డి.యం. సాయి కుమార్, కో ఆపరేటివ్ శాఖ నుంచి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలోని చెరువు అలుగు పనులు పునర్నిర్మాణం వెంబడే చేపట్టాలి



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జూలై 28 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులో ఏవో సుధారాణి , ఇరిగేష %రాజు% గారికి మల్లెలోని చెరువు అలుగు పునర్నిర్మానం పనులు వెంటనే చేపట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ గతంలో అధిక వర్షాలు కుర్చడం వలన ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు అలుగును తొలగించడం జరిగింది. ఈ అలుగు తొలగించడంతో చెరువు లోని నీరు మొత్తం కూడా బయటికి పోవడం జరిగింది ఈ అలుగు పనులు చేపట్టకపోవడంతో ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు నీరు చెరువులోకి వెళ్లి బయటకు పోవడం జరుగుతుంది కాబట్టి వెంటనే ఈ అలుగు పనులు చేపట్టాలని ఆయకట్టు దారులు రైతులు కోరుతున్నారు గతంలో కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగింది. ఈ పనులు వెంబడిచే పడతామని హామీ కూడా ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు పనులు చేపట్టలేదు ఈ పనులు వెంటనే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు కూడా విన్నవించిన పెడచెవిన పెడుతున్నారు ఈ పనులు చేపట్టనియెడల మా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ, ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఏ రాములు, ఆయకట్టుదారులు దస్తప్ప, రఘు, గుండెగరి లక్ష్మయ్య, వెంకటేష్, నర్సిములు, రాములు, బాలు, జెట్టి అంజి, మార్కండీ, ఎం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చొరవతో అంగన్వాడీ భవనాలు మంజూరు



నర్వ జులై 26 ( ప్రజాజ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండలం లోని ఆయా గ్రామాలకు అంగనవాడీలు, గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణమ్మ చొరవతో మంజూరు అయ్యాయని, మండల బిజెపి అధ్యక్షులు అజిత సింహ రెడ్డి, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, అభివృద్ధిలో ఆమడ దూరంలో వెనకబడిన నర్వ మండలాన్ని, అస్పిరేషనల్ మండలంగా ఎంపిక చేయడంలో ఎంపీ డీకే అరుణమ్మ పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు, గ్రామస్తులు అడిగిన తక్షణమే మండలంలోని నాగిరెడ్డి పల్లె, యాంకి గ్రామాలకు రెండు అంగన్వాడీలు, రెండు గ్రామపంచాయతీ భవనాలను, 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నిర్మించుకునేందుకు మంజూరు చేయడం జరిగిందన్నారు, అదేవిధంగా పాతర చెడు గ్రామంలో 2 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి 12 లక్షల నిధులతో మంజూరు చేయడం జరిగిందన్నారు, ఇలా ఎంపీ చొరవతో మంజూరైన భవనాలకు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు హడావిడిగా ప్రభుత్వ స్థలాల్లో స్థల సేకరణ చేసి మంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేయించడానికి ఏర్పాట్లు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, అడిగిన తక్షణమే ఆయా గ్రామాలకు అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయించినందుకు, ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెండింగ్ లేకుండా చూసుకోవాలి



జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేయాలి. అందరు ప్రత్యేక అధికారులు జిల్లాలో తమకు కేటాయించిన మండల పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేసి అక్కడ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో పరిశుభ్రత ఉండేలా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి ట్యాంకుల శుభ్రతకు సంబంధించి ట్యాంకుల వద్ద రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. ఇక అన్ని మండల తహసిల్దార్లు భూభారతి రెవెన్యూ సదస్సుల అప్లికేషన్లను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి కృషి మరువలేనిది

– రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్




మహబూబ్ నగర్ జూలై 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) కేంద్ర మంత్రిగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కేంద్రమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో తన ప్రసంగాలతో ఆకట్టుకొని ఉత్తమ పార్లమెంటరీయన్ గా అవార్డు పొందారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. నేటి తరం రాజకీయ నాయకులు జైపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ టెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్ , సీజే బెనహర్, అమరేందర్ రాజు, సిరాజ్ ఖాద్రీ, లింగం నాయక్, అజ్మత్ అలీ, మహమ్మద్ అవెజ్ అహ్మద్ , జహీర్ , ప్రవీణ్, షా ఫైసల్, సుభాష్ ఖత్రి , అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్‌ను కూల్చి, నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలి



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జూలై 28 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత బిల్డింగ్ ను కూల్చివేయాలని,శిథిల వ్యవస్థలో ఉన్న మూత్రశాలలో,మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పరిమిత రెడ్డి గారికి. (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్నది. ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఉడిపోవడం తో, నూతనంగా గత మూడు సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు. కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్ లోనే కొనసాగుత ఉన్నాయి. ఈ పాత బిల్డింగ్ ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు మరియు జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. దానికి అమౌంట్ కూడా శాంక్షన్ అయినవని చెప్పారు. కానీ నేటికీ వరకు స్టార్ట్ కాలేదు. విస్తృతంగా అకాల వర్షాలు కురుస్తుండడంతో కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు తిరిగే సమయంలో గోడలు కూలితే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికే కొన్ని క్లాస్ రూమ్ లో పై పెచ్చులూడి పడుతున్న పరిస్థితి ఉన్నది. మొన్న కాల వర్షాలకు రాజస్థాన్ రాష్ట్రంలో స్కూల్ పాత బిల్డింగ్ కూలి ఏడు మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 30 మందికి పైగా గాయాల పాలైన పరిస్థితి ఉన్నది. తక్షణమే స్పందించి ఆ పాత బిల్డింగ్ ను కూల్చివేయడానికి పనులు ప్రారంభించే రకంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారు. కానీ వాళ్లకు తగిన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. గర్ల్స్ కు మూడు ఉన్న అవి కూడా ,శిథిల వ్యవస్థలో ఉన్నాయి. బాయ్స్ కు అసలే లేని పరిస్థితి ఉన్నది. దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉన్నది. విద్యార్థుల సంఖ్య కు అనుకునంగా ,శిథిల వ్యవస్థలో ఉన్న మూత్రశాలను, మరుగుదొడ్లు పూర్తి చేయాలని, కళాశాల పాత బిల్డింగ్ ను వెంటనే కూల్చాలని స్థానిక ఎమ్మెల్యే గారికి వివరించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు. వెంటనే పనులు ప్రారంభించాలని ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో (పి.డి.ఎస్. యు ) జిల్లా సహకార దర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ ,నాయకులు సురేష్ (పి.డి.ఎస్.యు) బృందం పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

**- బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ తీవ్ర విమర్శలు**



**హసన్ పర్తి, జూలై- 28(ప్రజాజ్యోతి) :** పెంబర్తి గ్రామంలో సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పెంబర్తి గ్రామ అభివృద్ధి కోసం ఏ ఒక్క పథకం అమలు చేయలేకపోయింది. రైతు రుణమాఫీ జరగలేదు, పేదలకు ఇళ్లు ఇవ్వలేదు, కొత్త రేషన్ కార్డులు ఒక్కటైనా ఇవ్వలేదు,ఏ అభివృద్ధి పథకం అమలు చేశారో మీడియా ముందు చెప్పండి అని సవాల్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాలలో చేసిన పథకాల జాబితా మేము మీడియా ముందు పెడతాం. కానీ బిఆర్ఎస్ పార్టీకి పెంబర్తి గ్రామ ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత గ్రామానికి అమలు చేసిన పథకాలను వివరించారు. అవి:

1700 ఎకరాలకు రైతు రుణమాఫీ, 85 ఇందిరమ్మ ఇండ్లు (ఇప్పటివరకు 25 పూర్తయినవి), ప్రతి వాడలో సిసి రోడ్ల నిర్మాణంజరిగినవి, రైతు పండించిన పంటకు బోనస్, కూలీ రైతులకు భరోసా ఇస్తున్నారు, ఇంకా రాబోయే ఆరు పథకాలు కూడా పెంబర్తి గ్రామంలో అమలు కాబోతున్నాయి. ప్రజలు ఈసారి చిల్లర రాజకీయాలకు బలి కాకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుక పూల, మాజీ ఉపసర్పంచ్ సౌరం సుధాకర్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌరం వరుణ్ తేజ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు కొయ్యడ సునీల్, తాళ్లపల్లి గోపాల్, నాగరాజు, దేవరాజ్, విజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించట్లేదు అన్నట్టుగా!

**ఇందిరమ్మ ఇళ్ల భారాలు: వ్యాపారుల లాభాలు, పేదల కన్నీళ్లు! అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా?**



**నెక్కొండ, జూలై 28 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైనా, దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించట్లేదు అన్న విధంగా క్షేత్రస్థాయిలో మాత్రం నిర్మాణ సామగ్రి వ్యాపారులకు లాభాల పంటగా మారి, లబ్ధిదారులకు కన్నీళ్లు మిగులుస్తోందని విమర్శలు నెక్కొండతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. ఇళ్ల నిర్మాణానికి అత్యవసరమైన క్రషర్ మెటీరియల్, సిమెంట్, కంకర, ఇటుకలు వంటి వాటికి పథకం కారణంగా భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ అదునును ఆసరాగా చేసుకున్న కొందరు వ్యాపారులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకుని, కృత్రిమ కొరత సృష్టించి, ధరలను అమాంతం పెంచేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ధరల పట్టికలు, మార్కెట్ ధరలకు పొంతన లేకుండా పోవడంతో, నెక్కొండ ప్రాంతంలోని పేద లబ్ధిదారులు అధిక ధరలు చెల్లించి సామగ్రిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇది వారికి కేటాయించిన ఆర్థిక సహాయం సరిపోక, అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. ఈ పరిణామం పథకం అసలు లక్ష్యాన్ని దెబ్బతీస్తోందని, అధికారులు తక్షణమే దృష్టి సారించి, తమ పర్యవేక్షణను పటిష్టం చేసి ఈ అక్రమ దోపిడీని అరికట్టాలని నెక్కొండ ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిర్మాణ సామగ్రి ధరల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం, నాణ్యతతో కూడిన సామగ్రి సరఫరాను పర్యవేక్షించడం ద్వారానే పేదల ఆశలు నెరవేరుతాయని నిపుణులు సూచిస్తున్నారు. లేనిపక్షంలో, అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే, ఈ పథకం వ్యాపారులకు వరంగా, లబ్ధిదారులకు శాపంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## వ్యాన్ సౌకర్యం కల్పించాలని జియం ఆఫీస్ ముందు ఏఐఎస్ఎఫ్ ధర్నా






**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూలై 28 :** భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించాలని జి.ఎం కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సం దర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సింగరేణి స్కూల్ విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించ డంలో సింగరేణి అధికారులు విఫలం చెందారన్నారు.

ఇప్పటికుడా స్కూల్ వ్యాన్ టెండర్లను పిలవకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం లేక దూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ రావడం, ప్రైవేటు ఆటోలో డబ్బులు పెట్టుకొని ఇబ్బందులు ఎదుర్కొంటూ రావడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వాహనాల్లో స్కూలుకు వస్తున్న విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సింగరేణి పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని అవి వెంటనే పరిష్కరించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊకోమని హెచ్చరించారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఓటుజిఎంకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరబోయిన అజయ్ మేడి శేఖర్ జంపాల పవన్ శ్రీకాంత్ నవీన్ అక్షిత వైష్ణవి అనూష నికిత సింగరేణి స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన



**హసన్ పర్తి, జూలై-28(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని పరిమళ కాలనీ, సురేంద్రపురి ప్రాంతాల్లో రూ.1 కోటి 10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల నిత్య జీవితానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనే మా ప్రధాన ధ్యేయం. ఇబ్బందులు పడుతున్న కాలనీలలో పక్కా సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నాం. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ లేదు. దశలవారీగా ప్రతి డివిజన్‌లో అవసరమైన పనులను పూర్తి చేస్తాం అని తెలిపారు. అలాగే వరంగల్ నగర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమే వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా తీర్చిదిద్దడం. వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్, రైల్వే అభివృద్ధి వంటి పలు ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయి. ఈ 56వ డివిజన్ అభివృద్ధికి ఇప్పటికే రూ.1 కోటి 60 లక్షల నిధులు కేటాయించాం. అధికారులు, ప్రజలు అందరూ సహకరించాలి అని కోరారు. నా నియోజకవర్గం అభివృద్ధి చెందడం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ప్రజలు తమ సమస్యలను నేరుగా నాకు తెలియజేసి పరిష్కారాలను పొందాలి. ప్రతిపక్షాలు చేసే అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోవద్దు అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, మహిళ అధ్యక్షురాలు శనిగరపు అనిత, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పశుపతినాథ్ శివాలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు

**- కోరిన కోర్కెలు తీర్చే కొండంత దైవం పశుపతినాథుడు**
**- శ్రావణప్రథమ సోమవారం ప్రత్యేక పూజలు**
**- ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**





**ఎల్కతుర్తి జులై 28 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) సోమవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం ప్రథమ సోమవారం నాగచతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) ప్రత్యేక పూజలలో కళాశగనాధిపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామికి పంచామృత సహిత రుద్రాభిషేకం, అష్టోత్తరబిల్వార్చన, సాముహిక అర్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య అర్చక సంఘం మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. వల్భాపూర్ ,చుట్టూ పక్కన గ్రామాలలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు, తదనంతరము ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి వేదఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, సభ్యులు రామారావు, సంపత్ రావు, విజయ్, యాదగిరి, కరుణాకర్, రమణకాంత్, రామకృష్ణ, దత్రూ, మహేందర్, విజయశ్రీ, రమాదేవి, మంజుల, కావ్య, స్వాతి, వాణి, సరోజన భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాటి నేటి మహిళలకు ఆదర్శం ముల్కనూర్ మహిళా డైరీ







**ఘనంగా మహిళా డైరీ 23వ వార్షిక మహాసభ**

**పాల ఉత్పత్తి తోనే మహిళా ఆర్థిక అభివృద్ధి**

**మహిళా రైతులకు 15 కోట్ల బోనస్ పంపిణీ**

**భీమదేవరపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి) :** ముల్కనూర్ మహిళా డెయిరీ 23వ వార్షిక మహాసభ: అభివృద్ధి, ఆర్థిక స్థితి, భవిష్యత్ ప్రణాళికలపై చర్చ ముల్కనూర్, జూలై 28, 2025 – ముల్కనూర్ మహిళా డెయిరీ 23వ వార్షిక మహాసభను సోమవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశంలో డెయిరీ సీనియర్ డైరెక్టర్ మామిడాల శోభారాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.అభివృద్ధి, ప్రస్తుత ఆర్థిక స్థితి, భవిష్యత్ ప్రణాళికలు, సభ్యులకు అందించే ప్రయోజనాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డెయిరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సభలో, ఫైనాన్స్ విభాగం ఇంచార్జ్ మద్ది అజయ్ ఏప్రిల్ 1, 2024 నుండి మార్చి 31, 2025 వరకు డెయిరీ ఆస్తి బాధ్యతల పట్టిక, వర్తక లాభనష్టాల ఖాతా, మరియు జమలు చెల్లింపుల పట్టికను చదివి వినిపించారు. అనంతరం, సభ్యులు అడిగిన ప్రశ్నలకు జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి సమాధానాలు ఇచ్చారు. కొంతమంది సభ్యులు పశువులకు (ఆవులకు) వ్యాధులు రావడంపై ఆందోళన వ్యక్తం చేయగా, వెటర్నరీ విభాగం అధికారులు కారణాలను వివరించారు. వెటర్నరీ విభాగంలో సిబ్బందిని పెంచి, ప్రతి గ్రామంలో పశువుల ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యఅతిథి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా డెయిరీని ప్రారంభించినప్పుడు దాని నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయని గుర్తు చేశారు. అయితే, నేడు మహిళలు ఈ డెయిరీని దేశం గర్వించదగ్గ స్థాయికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. భీమదేవరపల్లి ప్రాంతం మెట్ట ప్రాంతం కావడంతో వ్యవసాయం ద్వారా ఆదాయం తగ్గడంతో, పశుపోషణను ప్రధాన అదనపు ఆదాయ వనరుగా మార్చే లక్ష్యంతో ఈ డెయిరీని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ డెయిరీ ద్వారా 20 వేలకు పైగా వ్యవసాయ, వ్యవసాయేతర కుటుంబాలకు అదనపు ఆదాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గం చేసిన అనేక తీర్మానాలను సభ్యుల సమక్షంలో ఆమోదించారు.

**సభ్యుల సంక్షేమం కోసం అందించే ప్రయోజనాలను పెంచారు :** దహన సంస్కారాల ఖర్చులు 5,000 నుండి 7,500కి పెంపు. సాధారణ మరణ బీమా: 25,000 నుండి 35,000కి పెంపు. ప్రమాద బీమా: 50,000 నుండి 75,000కి పెంపు. ఈ కార్యక్రమంలో అత్యధిక పాలు సరఫరా చేసిన సభ్యులను, అలాగే వివిధ సంఘాల అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. డెయిరీ పాలకవర్గ సభ్యులతో పాటు, ఎస్బీఐ, కెనరా బ్యాంక్ మేనేజర్లు, డైరీ పాలకవర్గ సభ్యులు, డైరీలోని వివిధ సంఘాల అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు బిఆర్ఎస్ పార్టీదే





**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**హసన్ పర్తి, జూలై 28 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రంలోని డి ఎస్ కె గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజిని అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయని, ప్రతి కార్యకర్తను కలుపుకొని కష్టపడి పనిచేస్తే 90 శాతం విజయాన్ని సాధించగలమని నమ్మకం వ్యక్తం చేశారు. ఎప్పుడైనా ఎన్నికలు జరిగినా కేసీఆర్ గారే ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీలను గడపగడపకు వెళ్లి కార్యకర్తలు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, రైతులు, ప్రజలు, నిరుద్యోగ విద్యార్థులు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని ఎర్రబెల్లి విమర్శించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడం బలహీన చర్య మాత్రమేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మోసపూరితమైందని మండిపడ్డారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా చూసే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. త్వరలోనే కమిటీలను ఏర్పాటు చేసి కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో హసన్ పర్తి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ, ప్రస్తుత ముఖ్య నాయకులు, ఎంపీటీసీ ఇంచార్జీలు, యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి వెంకన్నను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- **ఆలయంలో ప్రత్యేక పూజలు**
- **నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతునికి ప్రత్యేక పూజలు**



**రాయపర్తి జూలై 28 ప్రజాజ్యోతి :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నీ సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తన భర్త రాజా రామ్మోహన్ రెడ్డి మరియు కుటుంబీకుల తో కలిసి స్వామివారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారిని నియోజక ప్రజలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నరూ. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దీవెనలు అందించాలని కోరారు. అంతరం ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వేద పండితుల ఆశీర్వాదాన్ని పొందారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి జూలై 28 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను పంపిణి చేసి, ఆర్థిక సహాయం అంద అంద చేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పూస మధు, చందు రాము, ఉబ్బని సింహాద్రి మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, జూలై-28(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు గురువారం హసన్ పర్తి మండలంలోని నాగారం, ముచ్చర్ల గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించారు. నాగారం గ్రామానికి చెందిన తోట రాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తరువాత ముచ్చర్ల గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే, కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ చిర్ర రాజు తండ్రి చిర్ర సాయిలు అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ ఎఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, సంతోష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన హింగే భాస్కర్



**ఎల్కతుర్తి జులై 28 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో టి ఆర్ ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ. గతంలో ఎల్కతుర్తి హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుబంధ మండలంగా ఉండేది ఇప్పుడు భీమదేవరపల్లి ఎల్కతుర్తి రెండు మండలాలను నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీగా ఎల్కతుర్తిని మంజూరు చేస్తూ జీవో జారీ చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ హుజరాబాద్ లో ఉన్నందున ఇంతక మునుపు రైతులు ఇబ్బంది పడేవారని ఇకపై రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించిన పంటను ఎల్కతుర్తి మార్కెట్లో తరలించవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

**– మరిపెడలో సిఐటియు జిల్లా మహాసభలు**
**– సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**



**మరిపెడ, జులై 28 (ప్రజాజ్యోతి) :** 2018లో ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వలన అంగన్వాడీ టీచర్లు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ట్యాబ్ లు ఇవ్వాలని అట్లాగే వారికి కనీస వేతనం26 వేల రూపాయలు చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. సోమవారం మరిపెడలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ)ప్రాజెక్టు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ ఫోన్ లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల అంగన్వాడీ టీచర్లతో పాటు లబ్ధిదారులు పలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ పరిరక్షణకై పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణకై ధ్యేయంగా పోరాడుతున్న సీఐటీయూ జిల్లా మహాసభలు అక్టోబర్ లో మరిపెడ కేంద్రంలో జరుగనున్నాయని,కార్మిక వర్గం సహకరించి జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏసుమళ్ళ సంపూర్ణ, ప్రాజెక్టు కార్యదర్శి సమ్మెట లలిత, వివిధ సెక్టార్ లీడర్లు జ్యోతి, రమ, కళమ్మ, విజయకుమారి, కవిత, మంగమ్మ, రజిత, ఉమ, చంద్రకళ, నీరజా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన గ్రీన్ వుడ్ స్కూల్ యజమాన్యం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 28 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన కోట రాజబాపు ని మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాపు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం విద్య సంస్కృతిక అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని విద్యార్థులు పరిశోధకులు సాధారణ ప్రజలకు అందరికీ జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఉపయోగపడతాయని చిన్నతనం నుంచి పుస్తక పఠనంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అత్యుత్తమ లక్షణాలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు మహాదేవపూర్ గ్రామ సర్పంచిగాను కాళేశ్వర దేవస్థానం చైర్మన్ గాను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవులు కొనసాగించడంతోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నిక కావడం హర్షనీయమని పాఠశాల యజమాన్యం తరపున ఆయన హర్షం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం

కోదాడ టౌన్, జులై 28 (ప్రజాజ్యోతి):
రక్తదానం ప్రాణదానం తో సమానం అని అయేషా ఫౌండేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ అన్నారు ఈరోజు జగయ్య పేట స్మైలి సూపర్ స్పెషలిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న వచ్చావాయి మండలం డబ్బాపెల్లి గ్రామనికి చెందిన గుంటి సీతమ్మ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం రెండు ప్యాకిట్ల ఓ పాజిటివ్ అవసరం పడగా వారు అయేషా ఫౌండేషన్



వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్రాన్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యులైనటువంటి చిలుకూరు మండలం జెర్రీపోతులగూడెం గ్రామానికి చెందిన మొగ్రిమేకల సైదులు ( ఆటో డ్రైవర్ ) మరియు బేతవోల్ గ్రామానికి చెందిన బుడిగే వీరబాబు ( ఆటో డ్రైవర్) లకు ఫోన్ చేయగా మేమిస్తామని ముందుకు రావడం తో రక్తదానం చేయించినట్లు తెలిపారు ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు బ్లెడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే తనకు కు 95 42 49 70 23 ఫోన్ చేసిన ఫౌండేషన్ ని సంప్రదించిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏ వన్ బ్లెడ్ డొనేషన్ అధ్యక్షులు నజీర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి కోర్టు భవన నిర్మాణం కు 29 కోట్లు మంజూరు హర్షణీయం

**తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్**

తుంగతుర్తి, జులై 28,(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిఫారస్ మేరకు తుంగతుర్తి సివిల్ కోర్టు నిర్మాణానికి 29 కోట్లు నిధులు మంజూరు చేయడం హర్షనీయమని



తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో నూతన కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో కోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ, కచ్చిదారులకు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్తిస్థాయిలో కోర్టు నిర్మాణం లేకపోవడంతో ఒక ప్రక్క కక్షిదారులు మరొక ప్రక్క కోర్టు సిబ్బంది నిత్యం కష్టాలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నూతన కోర్టుకు ప్రభుత్వం 29 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో సబ్ కోర్టు కూడా ఏర్పాటుకు, హైకోర్టు అధికారులతో మాట్లాడి న్యాయవాదులు అంత కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో తుంగతుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు కారంగుల వెంకటేశ్వర్లు, జిలకర చంద్రమౌళి, సునీల్, రాజారాం నాయక్, సతీష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## హైపటైటిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**రావులపల్లి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి**

**అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం డే పై అవగాహన కార్యక్రమం**

తుంగతుర్తి, జులై 28, (ప్రజా జ్యోతి):
అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపెల్లి ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రావులపల్లి పిహెచ్ సి డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ.. హెపటైటిస్ వ్యాధి సురక్షితం కాని రక్త మార్పిడి వలన,కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం వలన వస్తుందని తెలిపారు. శుభ్రమైన కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, వేడి వేడి ఆహారం భుజించాలని, గుర్తింపు పొందిందిన రక్త పరీక్షల కేంద్రం నుండి రక్త మార్పిడి, సూదులు, సిరంజీలు వాడాలని సూచించారు . హెపటైటిస్ టీకా మరియు వ్యక్తీ గత, పరిసరాల పరిశ్రభత పాటించడం వలన ఈ వ్యాధిని అరికట్ట వచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో స అరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, పి హెచ్ ఎన్ టి కె ఆర్ లక్ష్మి , ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ భూక్యా మౌనిక రాథోడ్, బైన రమ్య, ఫార్మసిస్ట్ శోభారాణి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, యాదగిరి, ఎల్ డి కంప్యూటర్ నవీన్ కుమార్, ఎల్ టి వెంకటేట్, ఆకారపు భాస్కర్ ,ఆశా కార్యకర్తలు యాకలక్ష్మి, లక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు నేడు విడుదల చేయనున్నారు

**జులై నెలలో 18 ఏళ్ల తరువాత నిటిని దిగివకు విడుదల**

**నాగార్జునసాగర్ బుద్ధవనం పర్యాటక శాఖ ప్రత్యేక కథనం**

నాగార్జునసాగర్ జూలై 28 (ప్రజా జ్యోతి):
ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం రేపు ఉదయానికి చేరుకోనుంది.అందుకే రేపే గేట్లను పైకెత్తి నీటిని దిగువకు వదలాలని అధికారులు నిర్ణయించారు.కాగా ఇవాళ సాయంత్రం 6 గంటలకే ప్రాజెక్టు నీటిమట్టం 586 అడుగులకు చేరింది.పూర్తిస్థాయి నీటి సామర్థ్యం.312 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 295 టీఎంసీల నీరు ఉంది.

**2007లో జూలైలో ప్రాజెక్టు గేట్లను ఎత్తగా 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ జూలైలో నీటిని దిగువకు వదలనున్నారు.సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 584 అడుగులుగా ఉంది.ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 294 టీఎంసీల నీరు ఉన్నది.మరో 17 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరింది. నాగార్జున సాగర్ జలాశయానికి వరద ఉధృతి రోజురోజుకూ పెరుగుతోంది.ఆల్మట్టి నుంచి శ్రీశైలం దాకా అన్ని ప్రాజెక్టులను నిండుగా నింపిన కృష్ణమ్మ, నాగార్జునసాగర్‌కూ పూర్తి జలకళ సంతరించింది.ప్రాజెక్టు దాదాపుగా పూర్తయింది,ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు రేపు ఉదయం 8 గంటలకు తెరవాలని అధికారులు నిర్ణయించారు.**

### నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలు

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద రాతి ఆనకట్ట,కృష్ణా నదిపై నిర్మించబడింది.ఈ ఆనకట్టకు 26 గేట్లను అమర్చారు,ఈ ఆనకట్టకు దాదాపు 11,472 మిలియన్ క్యూబిక్



మీటర్ల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంది,ఇది 9.81లక్షల ఎకరాల భూమికి నీటిపారుదల సామర్థ్యాన్ని కలిగి ఉంది.ఈ ఆనకట్ట 150 మీటర్ల పొడవు మరియు16 కి.మీ పొడవుతో పాటు ప్రధాన పర్యాటక ఆకర్షణగా కూడా ఉంది.వాస్తవానికి,ఇది హరిత విప్లవంలో భాగంగా భారత ప్రభుత్వం ప్రారంభించిన మొదటి నీటిపారుదల ప్రాజెక్టులలో ఒకటి.నేడు, నీటిపారుదల సౌకర్యాన్ని అందించడమే కాకుండా,ఇది జల విద్యుత్తుకు కూడా మూలంగా ఉంది.దాని గొప్పతనం మరియు దాని చుట్టూ ఉన్న దట్టమైన పచ్చదనం కారణంగా ఆ ఆనకట్ట భారీ సంఖ్యలో పర్యాటకులను ఆకర్షిస్తుంది.

### బుద్ధవనం ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

ఇదిహతెలంగాణలోని కృష్ణా నది ఉత్తర ఒడ్డున ఉన్న బౌద్ధ థీమ్ పార్క్ ముఖ్యంగా ఆగ్నేయాసియా నుండి పెద్ద సంఖ్యలో దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే దార్శనికతతో ఇంటిగ్రేటెడ్ బౌద్ధ సర్క్యూట్‌ను అభివృద్ధి చేయడంలో భాగంగా భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మంజూరు చేసింది,దీని విస్తీర్ణం 279 ఎకరాలు.గౌతమ బుద్ధుని జీవితం మరియు బోధనలను ప్రదర్శించడానికి దీనిని అభివృద్ధి చేశారు ఇందులో ఎంట్రన్స్ ప్లాజా,బుద్ధచరిత వనం (బుద్ధుని జీవితం) జాతక పార్క్హబుద్ధుని పూర్వ జీవితాల నుండి కథలను హైలైట్ చేస్తుంది ),హ్యానం కోసం ధ్యాన వనం,స్థూప వనం (గంభీరమైనహహా స్థూపానికి నిలయం) మరియు ఒక అంతర్గత బౌద్ధ వారసత్వ మ్యూజియం ఉన్నాయి.మహాస్థూపం యొక్క డ్రమ్ మరియు గోపురం భాగాలపై క్లిష్టమైన శిల్పాలు ఉన్నాయి మరియు మహాస్థూపం లోపల ఆకాశం కింద తామర రేకులతో కూడిన వాస్తవిక వేలాడుతున్న ఆకాశం ఉంది.కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణం కారణంగా ఏర్పడిన జలాశయంహహాగార్జున సాగర్ పక్కనే ఉంది నాగార్జునకొండ లేదా శ్రీపర్వతం – విజయపురి,క్రీ.శ.3 మరియు 4 శతాబ్దాలలోహఆంధ్రదేశాన్ని పాలించిన ఇక్ష్వాకు రాజవంశానికి రాజధాని నగరంగా పనిచేసింది.
నాగార్జునకొండకు ప్రసిద్ధ బౌద్ధ పండితుడు మరియు మాధ్యమిక తత్వవేత్త ఆచార్య నాగార్జునుడి పేరు పెట్టారుహహాగార్జునకొండ మహాయాన బౌద్ధమతానికి కేంద్రంగా ఉండేది,ఇక్కడ అనేక బౌద్ధ వర్గాలు తమ మఠాలు,పుణ్యక్షేత్రాలు మరియు స్థూపాలను ధర్మ ప్రచారం కోసం నిర్మించాయి.1954 మరియు 1960 మధ్య నాగార్జునకొండలో నిర్వహించినహతవ్వకాలలోహహా స్థూపం,స్థూపాలు, చైత్యాలు,సిలమండపాలు మరియు అనేకహబౌద్ధ శిల్ప ఫలకాలు మరియు పురాతన వస్తువులుహకొన్నట్లు వెల్లడైంది,బహిర్గతమైన నిర్మాణాలలో ఒక రాజభవన సముదాయం మరియు ఇటుకలతో నిర్మించిన కొన్ని బ్రాహ్మణ దేవాలయాలు కూడా ఉన్నాయి. శిల్ప ఫలకాలపై బుద్ధుని జీవితంలోని ప్రధాన సంఘటనలు మరియు జాతక కథలు చిత్రీకరించబడ్డాయి.చాలా నిర్మాణాలను నాగార్జునకొండ ద్వీపంలో మరియు కృష్ణా నది కుడ ఒడ్డున ఉన్న ఫెర్రీ పాయింట్ అయిన అనుపు వద్దహపునర్నిర్మించారు.



### కృష్ణా నదిపై లాహిరి లాహిరి తరహా బోటింగ్

నాగార్జున సాగర్ కృష్ణా నదిలో తెలంగాణ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అతి పెద్ద బోటింగ్ జలాశయాలపై బోటింగ్ అనుభవాలు ఒక మాయాజాలం లాంటివి. తెలంగాణ రాష్ట్రం లో అనేక ప్రత్యేకమైన అనుభవాలకు నిలయం,ఇక్కడ ఆధునిక మరియు సౌకర్యవంతమైన క్రూయిజ్‌లో ఉప్పొంగుతున్న నీటిలో ఆనందించవచ్చు. నాగార్జున సాగర్‌లో



బోటింగ్ అనేది అంతటి ప్రసిద్ధ బోటింగ్ అనుభవం,ఇది ఒక ప్రత్యేకత కలిగి ఉంది,కృష్ణా నదిపై నాగార్జునకొండ మ్యూజియం లాంటి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి,ఆచార్య నాగార్జునడు కొనియాడిన ప్రాంతం కాబట్టి ప్రత్యేకత ఉంది,ఇక్కడికి ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. తెలంగాణ పర్యాటకశాఖ నాగార్జునసాగర్ హరిత విజయ విహార్ లోనుంచి బోటింగ్ పాయింట్ ను సుందరమైన ఆనకట్టను కవర్ చేస్తూ పర్యాటక రంగం క్రమం తప్పకుండా క్రూయిజ్ సర్వీస్‌ను నిర్వహిస్తుంది.పురాతన బౌద్ధ త్రవ్వకాల్లో కనుగొనబడిన నాగార్జున కొండ,నాగార్జున సాగర్ జలాల మధ్యలో ఉంది.సాగర్ జలాశయం మరియు నాగార్జునకొండ ద్వీపం మధ్య లాంచ్ ప్రత్యేకంగా లు నడుస్తున్నాయి.ఒకవైపు ప్రయాణం దాదాపు 45 నిమిషాలు పడుతుంది మరియు మీరు ద్వీపం మరియు బౌద్ధ కాలం నాటి అరుదైన కళాఖండాలను కలిగి ఉన్న మ్యూజియంను అన్వేషించడానికి అంతే సమయం గడపవచ్చు.మీ సెలవులను ఆస్వాదించడానికి ఇది ఒక సరైన మార్గం.తెలంగాణ టూరిజం అందించే అద్భుతమైన బోటింగ్ సౌకర్యాలు ఆనకట్ట యొక్క స్వచ్ఛమైన జలాలకు ఒక ప్రత్యేక ఆకర్షణను జోడించాయి.పర్యాటక శాఖ సరసమైన ధరలకు బోటింగ్ సౌకర్యాలను అందిస్తుంది మరియు కార్పొరేట్ ట్రిప్పులు మరియు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో కూడిన చిన్న పిక్నిక్‌లకు అనువైన గమ్యస్థానం.లోతైన నీటిలోకి ఒకరిని తీసుకెళ్లే క్రూయిజ్ ఒక చిరస్మరణీయ అనుభవం.ఈ క్రూయిజ్‌ను ఆధునిక పడవల ద్వారా నిర్వహిస్తారు,ఇవి మంచి సీటింగ్ సౌకర్యాలు మరియు పరిసరాల యొక్క పరిపూర్ణ వీక్షణ కోసం సురక్షితమైన రెయిలింగ్‌లతో ఉంటాయి.
నాగార్జున సాగర్ బోటింగ్ ట్రిప్ అనేది ఒక ఆహ్లాదకరమైన అనుభవం,ఇక్కడ థ్రిల్,ఉత్సాహం,సాహసం,వారసత్వ సందర్శన మరియు నాగార్జున సాగర్ ఆనకట్ట యొక్క పచ్చని నీలిరంగు నీటిలో మీ సమయాన్ని గడపడానికి ఒక సరైన మార్గం మిళితం చేయబడతాయి.ఇక్కడ పర్యాటకశాఖ మేనేజర్ హరికృష్ణ ఆధ్వర్యంలో చక్కగా నిర్మిస్తున్నారు.

## అక్రమ కల్తీ మద్యం తయారు చేసి, అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కోదాడ టౌన్ ,జూలై 28 ( ప్రజా జ్యోతి):**
డిమాండ్ చేస్తూ ఈ రోజు కోదాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఎక్సైజ్ %డ% ప్రొహిబిషన్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ... ఇటీవల హుజూర్‌నగర్ నియోజకవర్గం రామాపురంలో పట్టుబడిన అక్రమ కల్తీ మద్యం కోదాడలో పలు వైన్స్ షాపులలో విక్రయించారని, వాటిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇంతవరకు ఆ వైన్స్ షాపుల లైసెన్సులు రద్దు చేయకుండా, వైన్స్ షాప్ లైసెన్సు దారులపై ఎటువంటి కేసులు కట్టకుండా వదిలేశారని ఆయన విమర్శించారు. అంతేకాక కోదాడ పట్టణంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయని, ఏసందు చూసినా, గుడి, బడి, మసీదు, చర్చ్ అనేది తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్టు షాపులు నడుపుతూ అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా 24 గంటలు అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని ఆయన అన్నారు. అంతేకాక ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టణంలో యువతకు అమ్ముతున్నారని అట్టి గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రామాపురంలో పట్టుబడిన అక్రమ కల్తీ మద్యం తయారీ వెనుక ఉన్న పెద్ద హస్తాలు ఎవరివో వారిపై కూడా పీ.డీ.యాక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ %డ% ప్రొహిబిషన్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించి అధికారులు తగిన చర్యలు తీసుకోకుంటే బీఆర్ఎస్ పార్టీ




ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ బీ.ఆర్.ఎస్.పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ తో పాటు పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, సంపెట ఉపేందర్ గౌడ్, జానీఆర్ట్స్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరీఫ్, షేక్ అబ్దుల్ అలీమ్, షేక్ నిస్సార్, షేక్ బడేమియా, కర్ల నరసయ్య, గంధం శ్రీను, కలకొండ వెంకటనారాయణ, కుడుముల సైదులు, షేక్ నాగుల్ మీరా, షేక్ ఖాజా, షేక్ ఆసిఫ్, గొర్రెముచ్చు రవికుమార్, చీమ సోమేష్, మువ్వ గోపాలకృష్ణ యాదవ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి, జులై 28,(ప్రజా జ్యోతి):
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వెంపటి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తరణ అధికారి కె రవికుమార్ అన్నారు. డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో వెంపటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్ మాట్లాడుతూ... వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని తెలిపారు .ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉందన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి



త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్, టి కే ఆర్ లక్ష్మి, ఫార్మసిస్ట్ శోభారాణి, డాక్టర్ భూక్యా మౌనిక రాథోడ్, బైన రమ్య,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న యాదగిరి,ఆశాలు యాకలక్ష్మి, లక్ష్మమ్మ ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా పెద్దల సుధాకర్

భూదాన్ పోచంపల్లి, జులై 28 (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ప్రాంగణంలో సోమవారం రోజున అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాదిగ మహాజన సంఘం మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా పెద్దల సుధాకర్ గౌరవ అధ్యక్షులు కరగల్ల కుమార్, కుక్క స్వామి గౌరవ సలహాదారులు పెద్దల చక్రపాణి, చెరుకు వెంకటేష్, పోతగల శ్రీను ప్రధాన కార్యదర్శి కుక్క బాల నరసింహ ఉపాధ్యక్షులు నల్ల లింగస్వామి, కుక్క శివ, ముతాపురం రవి సహాయ కార్యదర్శులు పెద్దల శ్యాంబాబు, నల్ల మహేందర్, క్రీడాల కార్యదర్శి కుక్క అరుణ్, పెద్దల నవీన్ ప్రచార కార్యదర్శి కొమ్ము ఎల్లేష్, కుక్క వినోద్ సాంస్కృతిక కార్యదర్శి నల్ల శివ, కుక్క సంపత్ సహాయ సాంస్కృతిక కార్యదర్శి ఓరుగంటి రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతన కార్యవర్గాన్ని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



### రైతు కుటుంబాన్ని పరామర్శించిన
## బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్ రెడ్డి



**కమ్మర్ పల్లి జులై 28,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన రైతు దుంపల పెద్ద సాయన్న ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎలేటి మల్లికార్జున్ రెడ్డి సోమవారం పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి వెంట మండల అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సున్నం మోహన్, మండల కార్యదర్శి ఆల్గోట్ బలరాం, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొత్తపల్లి గణేష్, బిజెపి సీనియర్ నాయకులు రెంజర్ల గంగాధర్, నూకల మల్లేష్ యాదవ్, కొత్తపల్లి లక్ష్మీనర్సయ్య, చింత ప్రవీణ్, కొత్తపల్లి అరుణ్, లాచర్ల రాజేందర్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీరాముల శ్రావణ్, కమ్మర్ పల్లి శక్తి కేంద్ర ఇంచార్జులు పోల్కం నవీన్, చింత మణికంఠలు ఉన్నారు.

### జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యశాఖ
## అధికారుల ఆదేశాలతో అవగాహన సదస్సులు




**భిక్కనూరు జులై 28 (ప్రజా జ్యోతి)** మండలంలో జిల్లా కలెక్టర్ మరియు వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ యమీమా పర్యవేక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిక్కనూరు పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలలో మరియు తాండాలలో ప్రతిరోజు ఒక్కో ఆశ కార్యకర్త 25 ఇండ్లలో జ్వర పరిశీలన చేస్తున్నారని, మలేరియా ,డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన సదస్సులు కల్పిస్తూ...మండలంలోని అన్ని సబ్ సెంటర్లలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. వర్షాకాలంలో వచ్చే విష జ్వరాలకు భయపడవద్దని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమం పట్ల గ్రామాల్లోని ప్రజలు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రి వరకు రాలేని వృద్ధులకు ఈ కార్యక్రమం చాలా మేలు జరిగిందని ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలని తొలగిస్తూ డాక్టర్ యమీమా కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వినూత్న రీతిలో ప్రజల కు సేవలు ఆదరిస్తున్న డాక్టర్ యమీమాను "ప్రజాజ్యోతి" ప్రత్యేకంగా అభినందించింది.

## నేరల్ తాండ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తాండ లో సోమవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీపీ దశరథ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చందా నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఉ పసర్పంచ్ నర్సింగ్ గ్రామ యూత్ అధ్యక్షులు బంతియా, మంజ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్జల్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గుర్జల్ గ్రామంలో సోమవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా.. లబ్ధిదారులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ భాస్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ ములుగు రాములు, యూత్ కాంగ్రెస్ మారుతి, సంతు, బాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జువ్వడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని జువ్వడి గ్రామంలో సోమవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భూమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ మెంబెర్ వెంకట్ రెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, చాకలి సాయిలు, సాగర్, చిన్నోళ్ల రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి బస్టాండ్ ఆవరణలో కలుపు మందు పిచికారి

**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పెరిగిపోయిన కలుపు మొక్కలు, పిచ్చిగడ్డి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. బస్టాండ్ ఆవరణ అంతా పచ్చిక బయళ్ళను తలపించడంతో పాటు, విష కీటకాలకు ఆవాసంగా మారే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించిన ఆర్టీసీ కంట్రోలర్ ఉమాపతి, తక్షణమే చర్యలు చేపట్టారు. సోమవారం రోజున ఆయన పర్యవేక్షణలో కూలీలు బస్టాండ్ ఆవరణ అంతటా కలుపు సంహారక మందు (గడ్డి మందు) పిచికారి చేశారు. దీంతో బస్టాండ్ ఆవరణ శుభ్రంగా, పరిశుభ్రంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కలుపు మొక్కల వల్ల పాములు, ఇతర విష కీటకాలు బస్టాండ్‌లోకి ప్రవేశించే అవకాశం ఉంటుందని, వాటిని నివారించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కలుపు మందు పిచికారి చేయడంతో బస్టాండ్ ఆవరణ మరింత ఆహ్లాదకరంగా మారిందని, తమ ప్రయాణం సుఖంగా సాగుతుందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారుల చొరవను పలువురు అభినందించారు.



## వినాయక చవితికి డీజేలు బంద్



**ఆర్మూర్, జూలై 28 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం రోజు ఎస్ హెచ్ ఓ సిఐపి సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో డీజే సౌండ్ సిస్టం యాజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు డిజె సౌండ్ సిస్టం లను జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నడపరాదని తెలియజేశారు.వినాయక మండపాలు పెట్టేవారు మీకేమైనా అడ్వాన్సుగా బుకింగ్ చేసుకుంటే వాటిని వెంటనే రద్దు చేసుకోవాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిప్రపత్తులతో నిర్వహించాలి కానీ అధిక ధ్వని డిజె సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి వృద్ధులకు విఘాతం కల్పించకూడదు.

### రన్నింగ్ విజేతలను
## సన్మానించిన కళాశాల ప్రిన్సిపల్



**భిక్కనూరు జూలై 28 (ప్రజా జ్యోతి)** ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పలు విభాగాలు రన్నింగ్ పోటీలు నిర్వహించారు.బిక్కనూర్ మండలానికి చెందిన భరద్వాజ్ పది మీటర్లు ,ఐదు కిలోమీటర్ల రన్నింగ్ పోటీలలో శ్రీనిధి నందిని ,అఖిల్ ,శేఖర్, ఠాగూర్, శ్రేయస్ లు పాల్గొని గెలుపొందారు.వారిని ఎంపీ రఘునందన్ రావు అభినందించి 5000/- రూపాయల నగదు తో పాటు మెమంటలను అందజేశారు .సోమవారం పోటీలలో పాల్గొన్న టీజీవిపి అధ్యక్షులు భరద్వాజ్ , శ్రీనిధి లను కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి రాధాదేవి మరియు సిబ్బంది సన్మానించడం జరిగింది .క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి వెళ్లాలని ఆమె సూచించారు.

### భారీ వర్షాలకు వాగు ఉధృతి రాకపోకలకు
## తీవ్ర అంతరాయం, బ్రిడ్జిపై పడ్డ చెట్లు!



**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని, పోతంగల్ కుర్దు గ్రామపంచాయతీ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులో వరద ఉధృతి పెరిగి వాగుపై ఉన్న బ్రిడ్జిపై భారీ వృక్షాలు కూలడంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గాంధారి మండల కేంద్రం నుండి కెనరా బ్యాంక్ పనుల నిమిత్తం వెళ్లేవారు కూడా ఈ అంతరాయం వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, బ్రిడ్జిపై పడిన చెట్లను తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### గాంధారి భవిత
## సెంటర్‌లో ఫిజియోథెరపీ క్యాంపు



**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో సోమవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించినట్లు డాక్టర్ సారిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొత్తం 8 మంది దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేశామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఫిజియోథెరపీ చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, పెంటయ్య, రిసోర్స్ టీచర్ సాయన్న, మాజీ వార్డు మెంబర్ సిందే నితిన్ పాటిల్, జాదవ్ సురేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



**గాంధారి జులై 28(ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో సిహెచ్ సీ లో సోమవారం రోజు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ డాక్టర్ హరికిషన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత శిబిరంలో ఆయన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కంటి వ్యాధులపై ఎవరు నిర్లక్ష్యం చేయొద్దని, దృష్టి సమస్యలుంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కంటి ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమి ఏఎన్ఎం జయసుధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి జూలై 28. (ప్రజాజ్యోతి)** సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన 124 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం కలిగించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవోతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నల్లజె రువు జ్యోతిని పర మర్శించిన
## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు




**బీర్కూర్ జూలై 28 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రంలో నల్లజేరు జ్యోతి అనే ఎస్సీ కులానికి చెందిన అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు బీసీ కులానికి చెందిన వ్యక్తి గత 16 సంవత్సరాల నుంచి ఆమెకు మాయమాటలు రెండెకరాల భూమి నీ పేరా చేస్తానని చెప్పి లోబర్చుకొని సంసారం చేసి బాలుడికి జన్మనిచ్చారు గత 12 సంవత్సరాలుగా బాన్సువాడలో ఇద్దరు కలిసి నివాసం ఉంటూ ఒక బాబుకు జన్మనిచ్చారు. చిన్న చిన్న గొడవలు పెట్టుకొని అనుమనిస్తూ నువ్వు తక్కువ కులం దానివి అని చెప్పి ఎలాగైనా వదిలేయలి అని ప్లాన్ చేసి రోజు కొడుతూ గొడవలు సృష్టించి కొట్టి తన పుట్టింటికి పంపించరాన్నారు . ఆ అమ్మాయి 8 ఏళ్ళ బాబుతో ఎలా బతకాలని ఉండడానికి ఇల్లు లేదు వ్యవసాయ చేసుకోవడానికి గుంట భూమి ఇవ్వలేదు అని తనకు తగిన న్యాయం చేయాలని రోడ్డుమీద ధర్నా చేస్తున్నాన్నారు .ఈ విషయం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునిల్ రథోడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి అసలు విషయం తెలుసుకుని రాష్ట్ర %ంఎ ర్% చైర్మన్ దృష్టికి అలాగే జిల్లా కలెక్టర్ మరియు బాన్సువాడ డిఎస్పి దృష్టికి తీసుకువెళ్లి ఆ అమ్మాయి జ్యోతికి తగిన న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు..

## ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ పై ప్రజావాణిలో ఫిర్యాదు
### - కరడ్ పల్లి గ్రామానికి చెందిన సంపత్ గౌడ్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 28.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కరడ్ పల్లి గ్రామానికి చెందిన సంపత్ గౌడ్ ప్రజావాణిలో ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ హనుమంతరావు పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రెడ్డిపేట్ గ్రామానికి చెందిన స్వామి గౌడ్ నకిలీ ఓటర్,ఐడి,ధ్రువ పత్రాలను సృష్టించి కరడ్ పల్లి గ్రామంలో కళ్ళు దుకాణం లైసెన్సు పొందారని సంపత్ గౌడ్ ఆరోపించారు. ఈ విషయంపై పలుసార్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికీ ఆధారాలతో నిరూపించిన అతని లైసెన్స్ రద్దు చేయడం లేదని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సూపరిండెంట్ వెంటనే ఆ లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ పట్టించుకోవడంలేదని సోమవారం ప్రజావాణిలో ఎక్సైజ్ సూపరిండెంట్ పైన ఫిర్యాదు చేశానని తెలిపారు. గత వారం రోజుల క్రితం ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ ను కలిస్తే రెసిడెన్సిల్ సర్టిఫికెట్ తీసుకువస్తే స్వామి గౌడ్ యొక్క లైసెన్సును రద్దు చేస్తానని, చెప్పాడని మళ్లీ మాట మారుస్తున్నాడని అందుకని సోమవారం మళ్లీ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్వామి గౌడ్ యొక్క కళ్ళు దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని వేడుకుంటున్నాను అన్నారు.

### జాతీయ వడ్డెర సంఘం
## అధ్యక్షుడు హెూదాలో అమ్మవారి సన్నిధిలో పూజలు
### - బోనాల వేడుకల్లో పిట్ల శ్రీధర్




**బాన్సువాడ జులై 28 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్లోని అడ్డగుట్ట లో జరిగిన అమ్మవారి బోనాల వేడుకల్లో వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. బాన్సువాడకు చెందినశ్రీధర్ జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత అమ్మవారి ఆలయంలో మొదటి సారి పూజలు నిర్వహించడంతో వడ్డెర కులస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ తో పాటు యువజన అధ్యక్షుడు వేముల భరత్ ,వడ్డెర సంఘం నాయకులను జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లేపు శివకుమార్ శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం సీనియర్ నాయకులు రూపాని లోకనాదం, పిట్ల గోపాల్, వల్లేపు మొగిలి, శివరాత్రి ఐలమల్లు, పిట్ల మల్లేష్, ఎత్తరీ మారయ్య, ఒళ్ళేపు చంద్రశేఖర్, పల్లపు రమేష్, ఒళ్ళేపు గణేష్, దండుగుల శేఖర్, ఒళ్ళేపు గిరీష్, శివరాత్రి ఎల్లయ్య, గండికోట యాదయ్య, కొమ్మరాజుల శేఖర్, రూప మహేశ్వరి, బీదర్ గణేష్, ధనలక్ష్మి, ఖమ్మం వీరన్న, ఓర్సు బాలకృష్ణ, దండుగుల స్వామి, సంపంగి శంకర్, గొళ్ళెం యాదగిరి, మాజీ కార్పొరేటర్ నరసింహ, ఒంటిపులి బాబు, చేవెళ్ల రామచంద్రయ్య, జెరీపటి రాజు, గండయ్య, మక్కల శంకర్, తార్నాక శ్రీనివాస్ వడ్డెర కులస్తుల పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**సదాశివనగర్ జులై 28 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కాట్యాడ లక్ష్మీబాయి (106) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఇంతకు ముందు వరకు తన పనులు తానే స్వయంగా చేసుకున్నారని, ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# హాలో కార్మిక చలో సిద్దిపేట్



**చిన్నకోదూరు ప్రజా జ్యోతి 28** మండల కేంద్రం నుండి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ రాష్ట్ర మహాసభకు మండలంలో ఉన్న ప్రతి గ్రామాల నుండి భవన నిర్మాణ , పెయింటింగ్, టైల్స్, ప్లంబర్. ఎలక్ట్రిషన్. వివిధ కార్మిక సంఘాలు సభకు తరలి వెళ్ళినారు తెలంగాణ రాష్ట్రంలో 1996 చట్టం వచ్చి ఏండ్లు గడుసున పూర్తిస్థాయిలో సంక్షేమానికి ఇంప్లిమెంటేషన్ కాలేదు మా శక్తి సామర్థ్యాలతో నిర్మించిన కట్టడాలు ఎక్కువ ప్రాముఖ్యత వహిస్తున్న ప్రమాదంతో నిత్యం అర్ధకాలితో, ఆకలి, ఆరోగ్య అనారోగ్య, ఆర్థిక, సమస్యలతో నిత్యం బతుకువలసి వస్తుంది 11 సంవత్సరాలుగా సంక్షేమ బోర్డు కి చైర్మన్ లేదు 55 సంవత్సరాలకే 5000 పెన్షన్ కార్మిక వెల్ఫేర్ బోర్డు నుండి ఇవ్వాలి, ప్రమాద బీమా 10 లక్షలు పెంచాలి వేల్ఫార్ బోర్డు కు మా కార్మికుడినీ చైర్మన్ చేయాలి జిల్లాకు ఒక ఈఎస్ఐ హాస్పిటల్ కల్పించాలి మా బోర్డు నుండి ఉపాధి హామీ కార్మికులను తొలగించి వారి సభ్యత్వము రద్దు చేయాలి. లేబర్ కార్డు శాశ్వతంగా పనిచేయాలి. సాధారణ మరణం చెందిన 2 లక్షల రూపాయలు ఇవ్వాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను పరిష్కరించాలి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ ఉపాధ్యక్షుడు ఉడుత ఐలయ్య. శంకరయ్య. ప్రధాన కార్యదర్శి ఇటవేన రవి కోశాధికారి మహంకాళి ఎల్లయ్య భూమయ్య లింగయ్య రాజు రమేష్ సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

# పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**జగదేవ్ పూర్ : జూలై 28(ప్రజాజ్యోతి)** మండలంలోని అలీ రాజుపేట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పత్తి పంట ను మండల వ్యవసాయ అధికారి వసంతరావు సందర్శించారు. మండలంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు నేపథ్యంలో ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట శాఖీయ దశ నుండి గూడ దశలో ఉందని, అక్కడక్కడ పారవిల్ట్ (సడన్ విల్ట్) కనిపిస్తుందని, దీని వలన మొక్కల ఆకులు ఎండిపోయినట్లు కనిపిస్తాయని అన్నారు. దీని నివారణకు పొలంలో ఉన్న అధిక నీటిని మురుగు కాలువల ద్వారా బయటికి పంపించాలని, సాధ్యమైనంత వరకు వేర్లకు గాలి తగిలినట్లు చేయాలని తర్వాత లీటర్ నీటికి 5 గ్రాముల 19-19-19 గాని లేదా 13-0-45 మరియు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 1 గ్రాము కార్బ%శీ%డిజమ్ అనే మందును కలిపి మొక్కల వేర్లు తడిసేలా పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే పత్తిలో పిండి నల్లి ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు 1.5 గ్రా ఎసిఫేట్ 75 ఎస్. పి లేదా 2 మి. లీ ఫిప్రోనిల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పత్తిలో (విత్తిన 40 రోజులకు) రెండవ దఫా నత్రజని ఎరువు ను 25 కిలోలు మరియు పొటాష్ 15 కిలోలు ఒక ఎకరానికి వేసుకోవడానికి అనుకూలం అని అన్నారు. యూరియాకు బదులుగా నానో యూరియా 1/2 లీ. పిచికారి మందులలో కలిపి వాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతులు కిష్టయ్య, బ్రహ్మచారి మరియు ఇతర రైతులు ఉన్నారు.

## వికలాంగులు, చేయూత
# పెన్షన్ల కై సంగారెడ్డి తరలిన విహెచ్పిఎస్ నాయకత్వం



**జహీరాబాద్, జూలై 28( ప్రజా జ్యోతి న్యూస్ )** ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సమన్వయంతో జహీరాబాద్ నియోజకవర్గ స్థానిక రాభసా అతిథి గృహం నుండి సంగారెడ్డి తరలిన వెళ్లిన వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకత్వం రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగుల రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు, ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని అందులో భాగంగానే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సంగారెడ్డి పట్టణానికి విచేస్తున్న సందర్భంగా జహీరాబాద్ నియోజక వర్గము నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు వెళ్లడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, వితంతుల నాయకులు రామ్ శెట్టి, విజయ లక్ష్మి, వసీమా బేగం, శోభ, బిస్మిల్లా, బాబూజీ, ప్రభాలత, పవన్, ఊర్మిలమ్మ, భారత్, సావిత్రమ్మ, సమ్మప్ప, జహంగీర్, నరసింహులు, సుశీలమ్మ, చంద్రయ్య, సికిందర్, దవలప్పలు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు జైరాజ్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, టింకు మాదిగ జహీరాబాద్ మండల అధ్యక్షులు, నిర్మల్ మాదిగ మొగుడంపల్లి మండల ఇంచార్జ్, సుకుమార్ మాదిగ, పుత్రాజ్ మాదిగ, రాజు మాదిగ, దేవిపుత్రలు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో ప్రాథమిక
## ఆరోగ్య కేంద్రంలో వెయిటింగ్ హాల్ ప్రారంభించిన
# డెక్కన్ టోల్ వేస్ లిమిటెడ్ రీజినల్ హెడ్ వినీష్ కుమార్



**జహీరాబాద్, జూలై 28( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తెలంగాణా కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాలలోని జాతీయ రహదారి - 65 మహారాష్ట్ర/కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి వరకూ డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రాయితీదారుగా ఉంది ఇది సేకురా హైవేస్ లిమిటెడ్ యొక్క గ్రూప్ కంపెనీ ఈ గ్రూప్ తన సిఎస్ఆర్ చొరవల ద్వారా సాను కూల సామాజిక ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉంది. సోమవారం ఉదయం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ వినీష్ కుమార్ రీజినల్ హెడ్ ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే డాక్టర్ సంధ్యా రాణి (మునిపల్లి మెడికల్ ఆఫీసర్) ఓపిడి నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ వినీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ మరియు మొత్తం ఆసుపత్రి అనుభ వాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు అందరికీ అందు బాటులో ఉండే, గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.



కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్ ప్రతికూల వాతావరణంలో సంప్రదింపులు, వైద్య సేవల కోసం ఎదురు చూసే వారికి మరింత సౌకర్యవంతమైన విశాలమైన మరియు రోగులకు అనుకూల మైన వాతావరణాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది మునిపల్లి మెడికల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏసి రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్



**కొమురవెల్లి జూలై 28, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు జనగామ మాజీ ఎమ్మెల్యే ఎ సి రెడ్డి నర్సింహా రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ ఏసి రెడ్డి నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ లహితంగ పోరాటంలో కీలక పాత్ర పోషించాడని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దొరలు ,భూస్వాము లకు వ్యతిరేకంగా భూ పోరాటాలు నిర్వహించి వేలాదికరాల భూములను భూమిలేని నిరుపేదలకు పంచాడని ఆయన అన్నారు. జనగామ ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడ్డాడని అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడని ఆయన తెలిపారు ఆయన స్పూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అలంమిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మతోన్మాదంపై అనునిత్యం పోరాటాలు నిర్వహించాలని ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నాయకులు తాడూరి మల్లేశం కర్రోళ్ల ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ రాంరెడ్డి సార్ల యాదయ్య తాడూరి భారత్ కుమార్ కర్రోళ్ల రాకేష్ ఎం డి గోరేమియ శ్రావణ చారి బొందం నర్సయ్య తాడూరి ప్రవీణ్ తాడూరి భాను దాసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## జంగిటి యాదగిరిని పరామర్శించిన
# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుట జూలై28( ప్రజా జ్యోతి ):** మండలం రాంపూర్ కు చెందిన జంగిటి యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ గచ్చిబౌలిలోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట రాయపోల్ తాజా మాజీ జెడ్పిటిసి తిమ్మక్కపల్లి యాదగిరి టిఆర్ఎస్ నాయకులు వెంకట నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రమాలు కొండంత.. చర్యలు గోరంత..

- నాలుగు ఇటుకలు తీసి వెలుతిరిగిన సెక్రెటరీ - తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామంలో శ్రీరిధి శ్రీ రఘునాథ్ దెవలపర్స్ వెంచర్లో సర్వేనెంబర్ 194,196,16 లో గల ఎలాంటి గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకుండా చుట్టూ భారీ ప్రహరీ గోడ నిర్మించడంతో ఈనెల 27న నోటీసులకే పరిమితమైన పంచాయతీ అధికారులు, అక్రమ నిర్మాణం అని తెలిసిన కూడా పట్టించుకోని పంచాయతీ అధికారులు అనే కథనం ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించడంతో సోమవారం 11 గంటల సమయంలో పంచాయతీ కార్యదర్శి వెంచర్ వద్దకు వెళ్లి జెసిబి సహాయంతో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను పూర్తిగా తొలగించాల్సి ఉండగా మూడవ నోటీసు జారీ చేసి మూడు ఇటుకలు తీసి వెనదిరిగారు. జిల్లా పంచాయతీ అధికారులు ఆదేశాలు ఇచ్చిన అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని 4-10-2024 సంవత్సరంలో ఆదేశాలు ఇచ్చిన జిల్లా అధికారుల ఆదేశాలను పక్కనపెట్టి


ప్రజాజ్యోతి
అక్రమ వెంచర్లకు నోటీసులకే పరిమితమైన పంచాయితీ అధికారులు.

మునిదేవుని పల్లి, మాందాపూర్,మాచేపల్లి, గంగారం,కొండాపూర్, మన్సాన్పల్లి గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు రైతులకు పొలాలకు వెళ్లకుండా ప్రహరీ గోడ నిర్మించిన వాటిని నిర్మాణాలు తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారులు మండల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు దాదాపు సంవత్సరం పూర్తికావొచ్చిన మండల పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడం మరిచారు.

**అక్రమాలు కొండంత అయితే చర్యలు గోరంత ఎందుకు ఈ నిర్లక్ష్యం**

మునిదేవుని పల్లి గ్రామంలో గల శ్రీ రిధి రఘునాథ్ దెవలపర్స్ లో దాదాపు 15 ఎకరాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తే మండల పంచాయతీ అధికారులు నాలుగు ఇటుకలు తీసి అక్రమాలను కూల్చామని ఫోటో దిగి వేనుదిరిగారు

**మండల పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

జిల్లా అధికారులు అక్రమాలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చిన నిర్లక్ష్యం వహిస్తున్న మండల పంచాయతీ అధికారులపై జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు,ప్రజలు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**ఎంపీవో వివరణ**

శ్రీరిధి రఘునాథ్ దెవలపర్స్ వెంచర్ లో అనుమతులు లేకుండా భారీ ప్రహరీ గోడ నిర్మించింది వాస్తవమే. వెంచర్ యజమానులకు మూడవ నోటీసు జారీ చేసి అనుమతులు లేకుండా నిర్మించిన ప్రహరీ గోడను కొంత మాత్రంమే తీసేసాము. పూర్తి ప్రహరి కూడా అనుమతులు లేకుండా ఉంది కదా సార్ దానిని ఎప్పుడూ తొలగిస్తారు అని ప్రజా జ్యోతి రిపోర్టర్ అడగగా రెండు లేదా మూడు రోజుల్లో వెంచర్ వాళ్ళు తొలగించనట్లయితే మేమే(మండల పంచాయతీ అధికారి) వెళ్లి తొలగిస్తామని అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తాళాలు వెంటనే ఇవ్వాలి

- సిపిఎం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి
- ఫైల్ వెంటనే పుటప్ చేయాలని హౌసింగ్ అధికారికి ఆదేశించిన అడిషనల్ కలెక్టర్
- వారం రోజుల్లోపు తాళాలు ఇస్తామన్న అడిషనల్ కలెక్టర్
- వారంలో ఇవ్వకుంటే లబ్ధిదారులే ఇళ్లల్లోకి వెళతారు
- సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్



**జహీరాబాద్, జూలై 28( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, తాళాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి కలక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఫైల్ ప్రాసెస్ లో ఉందని, ఈ వారంలో తాళాలు ఇస్తామని హామీ ఇచ్చారు, అలాగే ఈ ఫైల్ ను ఫైల్ ను వెంటనే పుటప్ చేయాలని హౌసింగ్ పీడీ కి ఆదేశించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 660 ఇండ్లను నిర్మించా రని, 2023 సెప్టెంబర్ లో ఇచ్చిన పట్టాలకు ఈరోజు వరకు కూడా ఇంటి తాళాలు ఇవ్వక పోవడం సరైనది కాదని ఇప్పటికే వందలాది మంది లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించిన సందర్భంగా అధికారులు రేపు మాకు అంటూ తేదీలు ప్రకటిస్తున్నారే తప్ప తాళాలు ఇవ్వడం లేదని, తాళాలు ఇవ్వకుంటే లబ్ధిదారులే ఇళ్లలోకి వెళతారని దానికి ప్రత్యక్ష బాధ్యత అధికారులే వహించాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యంలో రాజ్యం అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప పేదలయిన లబ్ధిదారులకు కనీసం ఇళ్ల తాళాలు కూడా ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇల్లు ఇంటి తాళాలు ఇవ్వకుంటే, అడిషనల్ కలెక్టర్ హామీ కూడా నెరవేరుకుంటే వారం రోజుల తర్వాత తాళాలు పగలగొట్టి లబ్ధిదారులే వెళతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, లబ్ధిదారులు తిరుపతి, శ్రీనివాస్ శివకుమార్ స్వప్న లావణ్య తదితరులు ఉన్నారు.

# నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

- జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్ - అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం
- ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు - ప్రజలకు ఎమ్మెల్యే సూచన



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్ చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజు పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహశీల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్ పూర్. పటాన్ చెరు.రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహశీల్దార్ లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహశీల్దార్ లు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్స్ రోడియో నైట్స్



హైదరాబాద్, జూలై 28 (ప్రజాజ్యోతి) : నగరంలోని ఆక్వా పార్కులో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్స్ రోడియో నైట్స్ ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించినట్లు డియాజియో ఇండియా మార్కెటింగ్ అండ్ పోర్ట్ఫోలియో హెడ్, వైస్ ప్రెసిడెంట్ వరుణ్ కూరిచ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్ రోడియో నైట్స్ ప్రారంభంతో హైదరాబాద్ లో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్ వెలిగి పోయిందన్నారు. ఇది అమెరికానా మ, వైల్డ్ వెస్ట్ స్ఫూర్తితో హై-ఎనర్జీ వేడుక అన్నారు. సాయంత్రం మ్యూజిక్, గేమ్స్, కాక్టెయిల్స్, డెనిమ్-ప్రేరేపిత కళను ఒక అద్భుతమైన నేపథ్యంలో చూశారన్నారు. ఇది బ్రాండ్ యొక్క శక్తివంతమైన గుర్తింపును పూర్తిగా క్యాప్చర్ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం యువత, పట్టణ వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు అమెరికన్ స్ఫూర్తిని పెంపొందించేలా రూపొందించినట్లు చెప్పారు.

## ఘనంగా రెండు రోజుల కలంగన్ ఆర్ట్ ఫెస్టివల్

- సృజనాత్మకత వెల్లి విరిసెలా 40 మందికిపైగా పాల్గొన్న విభిన్న కళాకారులు



హైదరాబాద్, జూలై 28 (ప్రజాజ్యోతి) : సైబరాబాద్ లోని ఇనోర్బిట్ మాల్ వద్ద రెండు రోజులు పాటు నిర్వహించిన కలంగన్ ఆర్ట్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. కమ్యూనిటీ విభిన్న కళాకారులతో సహకారంతో సృజ నాత్మకత వెల్లి విరిసెల కార్యక్రమం నిర్వహించారు. 40 మందికి పైగా కళాకారులు పాల్గొన్నారు. గీతా భాస్కర్, సందీప్ సరోజ్, కమ్యూనిటీ ప్రతినిధులు స్వేతా షార్మిస్టాతో సహా ప్రత్యేక అతిథులు దీనిని ఇటీవలి కాలంలో కమ్యూనిటీతో జరిగిన ఉత్తమ ఆర్ట్ ఫెస్ట్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం కళా ప్రేమికులు, ఆసక్తికరమైన దుకాణదారులు, ఇతర ఔత్సాహితులను ఒకచోట చేర్చింది. ప్రతిరోజూ రాత్రి 11 గంటల వరకు ఉత్సవాలు జరిగాయి. సమాజ సృజనాత్మకత యొక్క స్ఫూర్తిని కార్యక్రమం రగిలించిందని నిర్వాహకులు చెప్పారు.

30కి పైగా స్థానిక సృష్టికర్తలను కలిగి ఉన్న కలంగన్, పూర్తి స్థాయి ఆర్ట్ ఫెస్టివల్ అని, ఇది చేతితో డిఐవై జోన్లు, ఇంటరాక్టివ్ వర్క్షాప్‌లు మరియు లైవ్ క్రాఫ్ట్ షోకేస్‌లతో నిండి ఉందన్నారు. సందర్శకులు క్రోచెటింగ్, మైక్రో ఆర్ట్, చేతితో తయారు చేసిన దుస్తులు నుండి పెయింటింగ్స్, చేతితో తయారు చేసిన రాఖీస్, రెసిన్ ఆర్ట్, మరిన్ని వరకు ప్రతిదీ అన్వేషించడంతో మాల్ సందడి చేసిందన్నారు. పవన్ పుర్పురా ఆర్ట్ గ్యాలరీ, ఇషా సనా స్టూడియో, విస్తా వెల్వెట్, హరిని ఆర్ట్ మూమెంట్స్, స్నగ్లే పఫ్ వంటి పాల్గొనే బ్రాండ్లు వారి స్వంత సృజనాత్మక ఆకట్టుకున్నాయి.

## హైదరాబాద్‌లో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్స్ రోడియో నైట్స్



సోమాజిగూడ, జూలై 28 (ప్రజాజ్యోతి) : రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్ రోడియో నైట్స్ ప్రారంభంతో హైదరాబాద్‌లో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్ ఆకర్షణీయంగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యూజిక్, గేమ్స్, కాక్టెయిల్స్ మరియు డెనిమ్-ప్రేరేపిత కళను ఒక అద్భుతమైన నేపథ్యంలో చూసారు. ఈ కార్యక్రమం యువత, పట్టణ వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు అమెరికన్ స్ఫూర్తిని పెంపొందించేలా రూపొందించారు. రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్ రోడియో నైట్స్ అనేది అమెరికానా, స్వేచ్ఛ, కల్చర్ అన్వేషణ యొక్క స్ఫూర్తిని తట్టుకోవడం మ్యూజిక్ మరియు లిక్కర్ తాజాగా మరియు రిఫ్రెష్ గా అనిపించే విధంగా కలపడం.అని డియాజియో ఇండియా మార్కెటింగ్ అండ్ పోర్ట్ఫోలియో హెడ్, వైస్ ప్రెసిడెంట్ వరుణ్ కూరిచ్ అన్నారు. రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్ రోడియో నైట్స్ హైదరాబాద్‌లో అరంగేట్రం చేసిన తరువాత, భారతదేశంలోని ఇతర నగరాలకు వ్యాపిస్తుంది, కొత్త తరం వినియోగదారులను స్వేచ్ఛ, సాహసం మరియు అమెరికన్ ప్రేరేపిత విస్కీ కల్చర్ యొక్క రుచిని అనుభవించడానికి ఆహ్వానిస్తుందన్నారు.

## గ్రావటన్ మోటార్స్ డీలర్‌షిప్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూలై 28 (ప్రజాజ్యోతి) : దేశీయ ఆవిష్కరణలు, ఉద్దేశ్యంతో నడిచే డిజైన్‌కు ప్రసిద్ధి చెందిన భారత దేశంలోని అగ్రగామి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ గ్రావ్టన్ మోటార్స్ కొత్త అధీకృత డీలర్‌షిప్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్‌లో ప్రారంభించారు. డోల్మెట్ వెంకటాచారి నేతృత్వంలోని మెస్సర్స్ వెంకటేశ్వర స్వామి మోటార్స్ యాజమాన్యంలో గ్రావటన్ వాహనదారులకు సమగ్రమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సరసమైన ధరలో మేడ్-ఇన్-ఇండియాలో భాగంగా రూపొందించిన గ్రావటన్ ప్రముఖ ఎలక్ట్రిక్ బైక్ 'క్వాంటా' ఇక్కడ అందుబాటులో ఉంటుందని గ్రావటన్ మోటార్స్ వ్యవస్థాపకుడు సీఈఓ పశురామ్ పాకా తెలిపారు.

## కుటుంబ కలహాలు ఆర్థిక కారణాల వల్ల యువకుడి ఆత్మహత్య



శంకర్ పల్లి జూలై 28 (ప్రజాజ్యోతి) : శంకర్పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్(24) తండ్రి బుచ్చయ్య కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందుల వల్ల వ్యక్తి రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకొని చనిపోయాడు కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురి చెందిన వెంకటేష్ ఉరివేసుకొని చనిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తుందిఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిఎస్‌పిని వీడిన సత్యమూర్తి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం
- ఇక చేరికల పర్వం కొనసాగుతుంది
- సత్యమూర్తిని కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూర్, జులై 28 ప్రజాజ్యోతి : బి.ఎస్.పి పార్టీ ని వీడిన దొరశెట్టి సత్యమూర్తి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని ఎంపీటీ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి దొరశెట్టి సత్యమూర్తి తన అనుచరులతో పాటు భారీ సంఖ్యలో ఆటో ర్యాలీ నిర్వహిస్తూ అక్కడికి చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఎస్పీ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని చెప్పారు. పేదల సంక్షమానికి మద్దతునిస్తున్న సత్యమూర్తి తన అనుచరులతో పాటుగా కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే పార్టీ వైపు నడిపించాయని చెప్పారు. తాండూర్ మున్సిపల్ లోని 23వ వార్డులో నివాసం ఉంటున్న బీఎస్పీ పార్టీ నాయకుడు సత్యమూర్తి దాదాపు 100 మంది తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరేయాలని పిలుపు నిచ్చారు. ఏ ఒక్క కార్యకర్త కూడా ఇబ్బందులు పడవద్దని మీకందరికీ సమాన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రావుఫ్, పట్లోళ్ల నర్సింలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబిబ్ లాల, తాండూరు మండల అధ్యక్షుడు నాగప్ప, పట్టణ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మహిళ ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- ఎంపీడీవో విజయ లక్ష్మి - విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు భోజనం అందించాలి
- సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజల





మోమిన్ పేట్ జులై 28 (ప్రజా జ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి అని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు సోమవారం కేజీబీ వీ పాఠశాలను వైద్యాధికారి డాక్టర్ సుజలతో కలిసి పరిశీలించారు. హాస్టల్ ఆవరణను, కిచెన్‌ను స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్‌ను, డ్రైనేజీ నీ పరిశీలించారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అలాగే మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యార్థులను హాస్టల్లో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు కిచెను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ సుజల మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసేముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి అని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హాస్టల్ ఆవరణను కిచెన్ ను టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజల, ప్రణీత్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం తాడిబోయిన రామస్వామి



శేరిలింగంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి) : కొండాపూర్‌లో గల శారదా హైస్కూల్ నందు పకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయివ రామ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య జి.కిషోర్ కుమార్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ...సకల జీవరాసుల మనుగడకు మూలాధారం పంచ భూతాలైన భూమి, గాలి, నీరు, నింగి నిప్పులను పకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతుల్యత లోపించిన మానవ జీవనం అస్తవ్యస్తమవడంతో పాటు విపత్తులకు గురి అవుతుంది. ప్రకృతి, వాతావరణ, పర్యావరణ సమతు ల్యత మానవ మనుగడకు అవసరం. ఆధునీకరణ, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రముగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న పరిణామాలు, మానవుని స్వార్థ పరత్వం పకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయం అని అన్నారు. మానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ఈ విధమైన తన స్వార్థ పూరిత చర్యలు భవిష్యత్తు తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించక పోవడం బాధాకరం. 19వ శతాబ్దం నుండి మానవ తప్పిదాల వలన ప్రకృతి విధ్వంసానికి గురి అవుతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాసులు ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి. ప్రకృతికి భిన్నంగా నడిచి మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏ పాపం యెరుగని మూగ జీవాలు మూల్యం చెల్లించవలసి వస్తుంది. వీటికి తోడు పట్టణీకరణ,పారిశ్రామిక విప్లవం, జనాభా పెరుగుదల, రియల్ ఎస్టేట్ వ్యాపారము, అడవుల నరికివేత,సహజ వనరుల విధ్వంసం, ఇసుక మాఫియా, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. అభివృద్ధి పేరిట భారీ ప్రాజెక్టులను, కాలుష్య కారక పరిశ్రమలను స్థాపిస్తూ పర్యావరణ, జీవావరణ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడటం వలన అధికసంఖ్యలో వృక్షజాతులు, జంతు జాతులు అంతరించి పోతున్నాయి. మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను పరిమితంగా ఉపయోగించుకొని తరువాతి భవిష్యత్తు తరానికి అందిం చాలి. ఇది వారసత్వ సంపద. భావి తరాల వారికి ఆర్థిక, ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాము.కలుషితమైన నీరు త్రాగి యేటా 2 లక్షల మంది చనిపోతున్నారు నీతి ఆయోగ్ గణాం కాలు తెలియజేస్తున్నాయి. పంటల దిగుబడిలో కీలకపాత్ర పోషించే తేనెటీగలు, ఊర పిచ్చుకలు అంతరించి పోతున్నాయి. ప్రకృతి విధ్వం సం యిలాగే కొనసాగితే ప్రపంచంలోని ప్రతి నాలుగు జీవ జాతులలో ఒకటి అంతరించిపోయే ప్రమాదం ఉందని నివేదికలు తెలియజేస్తున్నాయి. మానవుడు తన మేధస్సు ద్వారా అనేక పరిశోధనలు చేసి ఎంతో ప్రగతి, పురోగతి సాధించాడు. ఈ సృష్టిలోని సకల జీవరాసుల మనుగడ ప్రకృ తిపై ఆధారపడి ఉంది కాబట్టి పరిరక్షణ అనేది మన అందరి సామాజిక బాధ్యత. పరిరక్షణ చర్యలలోని భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలి. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సౌరశక్తి, పవన శక్తి, జలవిద్యు త్తును అధికంగా అందుబాటులోనికి తేవాలి. విరివిగా మొక్కలు నాటి అటవీ విస్తీర్ణతను పెంచాలి. భూమి కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలి. భూ సారాన్ని రక్షించాలి. చిత్తడి నేలల రక్షణకై చర్యలు చేప ట్టాలి. జల కాలుష్యాన్ని నివారించాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలి. భూగర్భ జలాలను సంరక్షించుకోవడం వంటి చర్యలు చేపట్టి ప్రకృతిని సంరక్షించునే బాధ్యత పౌర సమాజంపై ఉంది అని అన్నారు.ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు పాల్గొన్నారు.

## భారత్‌లో పెగాసిస్టమ్స్ ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ప్రారంభం

- ప్రపంచంలోని 50 శాతం పైగా పెగా దెవలపర్లు భారతదేశంలోనే..
- పెగా ఇన్నోవేట్ ద్వారా స్వయం నియంత్రిత వ్యవస్థల భవిష్యత్తును వేగవంతం చేయడం లక్ష్యం







శేరిలింగంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి): భారత దేశంలో పెగా దెవలపర్లను శక్తివంతం చేయడమే లక్ష్యంగా హైదరాబాదులోని నోవాటెల్‌లో నిర్వహించిన పెగా ఇన్నోవేట్ 2025లో పెగా సిస్టమ్స్ ఎక్స్‌పర్ట్ సర్కిల్స్‌ను ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెగా దెవలపర్లలో 50 శాతానికి పైగా భారతదేశంలోనే ఉన్నారు.పెగా దెవలపర్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా దీనిని రూపొందించారు. తక్కువ కోడ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటెలిజెంట్ ఆటోమేషన్‌ను అవలంబిస్తున్న కంపెనీలు అధిక లక్ష్యాల వైపు వేగంగా సాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ టెక్ సంస్థల మధ్య పెగా దెవలపర్లకు డిమాండ్ పెరుగుతోంది.ఈ నేపథ్యంలో 'ఎక్స్‌పర్ట్ సర్కిల్స్' దెవలపర్లకు ప్రత్యక్ష అనుభవం, కమ్యూనిటీతో ముడిపడి నేర్చుకునే అవకాశాలను అందించనుంది. పెగా దెవలపర్ల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన ఈ ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ద్వారా మీట్-అప్ సెషన్లు నిర్వహించనున్నాం. పెగా దెవలపర్ల అభివృద్ధికి తోడ్పడేలా రూపొందిం చిన ఈ సమావేశాలను మొదటిగా భారత్‌లో ప్రారంభిస్తున్నాం. వచ్చే ఏడాది ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్న లక్ష్యంతో ఉన్నాం.ఈ ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ద్వారా పెగా దెవలపర్ కమ్యూనిటీని బలోపేతం చేయడం, గుర్తింపు పొందే అవకాశాలు అందించడం ముఖ్య ఉద్దేశం. భారతదేశంలో పెగా దెవలపర్లు సగానికి పైగా ఉండటంతో హైదరాబాద్, బెంగళూ రును ఈ ప్రోగ్రామ్ ప్రారంభించడానికి మొదటగా ఎంచుకున్నాం. నెలలో ఒకసారి ప్రత్యేక ఆహ్వానంతో ఆఫీస్ అవర్స్ పద్ధతిలో సమావే శాలు జరగనున్నాయి. ఇవి పెగా ఇండియా గ్లోబల్ కెపబిలిటీ సెంట ర్లలో నిర్వహించనున్నాం. ప్రతి సమావేశంలో గరిష్ఠంగా 50 మంది పాల్గొనే అవకాశం ఉంది. ప్రతి సెషన్ ప్రత్యేకంగా రూపొందించిన అంశాలతో చర్చ జరుగుతుంది. బ్లూప్రింట్, యాప్ డిజైన్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ వంటి ముఖ్యమైన సాంకేతిక అంశాలపై చర్చలు ఉంటాయి. ఆ తర్వాత ప్రత్యక్ష డెమోలు కలవు. చివరగా పెగా టెక్నాలజీలతో రోజూ పని చేసే దెవలపర్లతో ప్రశ్నోత్తర సెషన్ ఉం టుంది. ఇది కేవలం సాంకేతిక నైపుణ్యాలకే కాకుండా పెగా బృందానికి,దెవలపర్ సముదాయానికి మధ్య అభిప్రాయ మార్పిడి చక్కగా సాగే లక్ష్యం కూడా ఇమిడి ఉంది.ఇది కొత్త సభ్యులను అక్కున చేర్చుకుంటూ కెరీర్ అభివృద్ధికి బలాన్ని ఇస్తుంది.కృత్రిమ మేధస్సుతో నడిచే ప్లాట్‌ఫారమైన పెగా ఇన్ఫినిటీ వంటి సాధనాలతో సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది.ఇది పెగా టెక్నాలజీల ఆధ్వర్యంలో స్వయం నిర్మిత సంస్థలను నిర్మించాలన్న పెగా లక్ష్యానికి అనుగుణంగా రూపొందించాం.ఈ సందర్భంగా పెగా సిస్టమ్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ... భారతదేశం పెగా దెవలపర్ వ్యవస్థకు గుండెకాయ వంటిది.ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ద్వారా మా క్లయింట్లు,పార్ట్‌నర్ సంస్థల దెవలపర్లు నేరుగా పెగా నిపుణుల నుంచి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం. మా ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై అప్డేట్‌గా ఉండాలి. ముఖ్యంగా నైపుణ్యానికి గుర్తింపు లభించేలా చేయాలన్నదే మా లక్ష్యం అని అన్నారు.ఈ సందర్భంగా పెగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ప్రొడక్ట్ స్ట్రాటజీ,మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ డాన్ శ్యూర్మాన్ మాట్లాడుతూ మేము చెప్పడంతో పాటు వినడానికి కూడా అంతే ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ కొత్తది చూపించడం మాత్రమే కాదు. మా దెవలపర్లతో చర్చిస్తున్నాం. ఏం పని చేస్తోంది, ఏం పని చేయడం లేదు, వారి అవసరాలు ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో కూడా ఉన్నాం అని చెప్పారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో బంగారు పతకాలు సాధించిన పరిగి విద్యార్థులు



పరిగి, జూలై 28 (ప్రజాజ్యోతి) : టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో పరిగి ప్రాంతాన్ని చెందిన ఫిట్నెస్ టైక్వాండో అకాడమీ విద్యార్థులు ముగ్గురు పాల్గొనగా ఎన్. సాయి రామ్ బంగారు పతకం, యండి సఫరోజ్ బంగారు పతకం, ఎన్ ఆకాష్ కాస్య పతకం సాధించారు. పతకం సాధించాలని పట్టుదలతో సాధన చేసి పోటిలలో పతాకాలు సాధించిన విద్యార్థులకు ఫిట్నెస్ టైక్వాండో అకాడమీ కోచ్ ఎండి కలిముద్దీన్ అభినందించారు.

## ప్రజా ఫిర్యాలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్






వికారాబాద్ ప్రతినిధి, జూలై 28(ప్రజాజ్యోతి) : ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 119 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ భూ సమస్యలు, భూ సర్వే, పెన్షన్‌లకు సంబంధించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్‌డిఓ వాసు చంద్ర,డి ఆర్‌డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



కుల్కచర్ల మండలం జులై 28 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆనందం మార్కెట్ డైరెక్టర్ రామచంద్రయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగయ్య సోషల్ మీడియా అధ్యక్షులు కోఆర్డినేటర్ శ్రీనివాస్ యువ నాయకులు భాను మురళి తాలూకా జర్నల్ సెక్రెటరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఏరియా ఆసుపత్రిలో మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలి





- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జూలై 28(ప్రజాజ్యోతి) : ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులను త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న వార్డ్‌ను, వాష్ రూమ్‌లు అన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి అవసరమైన విభాగాలను అన్నింటిని ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఆసుపత్రి బిల్డింగ్‌కు వేస్తున్న పెయింటింగ్‌ను పూర్తి చేసి ఆసుపత్రిలో మైనర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఇఇ ఉమేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## సమస్యలపై ప్రజావాణిలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి, జూలై 27 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడేతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, కిరణ్, సంగమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు

జగిత్యాల టౌన్, జూలై 28,(ప్రజాజ్యోతి)



జగిత్యాల జిల్లా కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో మిగిలిన సీట్లను భర్తీచేసేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తునట్లు,ఈ నెల 31వ తేదీ లోపు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్, క్యాస్ట్, ఇన్కమ్, టి.సి ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు సమర్పించి స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత తెలియజేశారు.అడ్మిషన్ కోసం ఈ ఫోన్ 8374000563 నెంబర్ కు సంప్రదించగలరు.

# శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల్ టౌన్,జులై 28, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో 18వ సత్సంగ్ వార్షికోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరిపించారు.భక్త మార్కండేయ దేవాలయ సత్సంగం ఆవిర్భవించి 18 సంవత్సరాలు గడిచిన



సందర్భం పురస్కరించుకొని సత్సంగ ప్రధాన నిర్వాహకులు ఆకుబత్తిని (గౌరి )శ్రీనివాసు, సత్సంగ్ నిర్వాహకులు శ్రీ భక్త మార్కండేయ సత్సంగ స్తోత్రమాలిక పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రముఖ జ్యోతిష వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక, ప్రముఖ పౌరాణిక పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ, స్తోత్రమాలిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, రుద్రంగి గోపాలకృష్ణశర్మ, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు భోగ గంగాధర్ గోదాసు రాజేందర్, కొక్కుల ప్రభాకర్, మహేష్, రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు, గాజంగి నందయ్య, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ప్రముఖ వ్యాఖ్యాత పాంపట్టి రవీందర్, సత్సంగ్ ప్రధాన నిర్వాహకులు
ఆకుబత్తిని (గౌరి )శ్రీనివాస్,గుడికందుల వెంకన్న, కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లాప్రభాకర్,యాదగిరీ మారుతిరావ్ ,మాజీ అధ్యక్షులు, సత్సంగ్ సభ్యులు మాతలు భక్తులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా చూడండి

**దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

కొడిమ్యాల,జూలై 28,(ప్రజాజ్యోతి):

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేకాధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశించారు.సోమవారం ఆయన కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు,వైద్యులు వైద్య సిబ్బంది పనితీరు పరిశీలించారు.ఎన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారో,మందుల నిల్వ వివరాలు,ఫీవర్ సర్వే,రోగుల వివరాల గురించి ఆరా తీశారు.ప్రస్తుతం వర్షాలు,వాతావరణంలో సంభవించే మార్పుల ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్రమత్తంగా ఉండాలని,సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు.దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మధుసూదన్,జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్,ఎమ్మార్వో కిరణ్,ఎంపీడీఓ స్వరూప,మండల వైద్యాధికారులు నరేష్,పరమేశ్వరి,ఎంపిఓ వెంకటేష్, ఆర్ఐ కరుణాకర్,సిహెచ్ఓ రాజశేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

కొడిమ్యాల,జూలై 28,(ప్రజాజ్యోతి):

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఫాక్స్ చైర్మెన్ మేనేని రాజనర్సింగ రావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గౌరపూర్,నర్సింహులపల్లె గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ గౌడ్,ఫాక్స్ చైర్మెన్ బండ రవీందర్ రెడ్డి,కడారి మల్లేశం,ప్రభాకర్ రెడ్డి,మ్యాక రమేష్,గోల్కొండ రాజు,అజయ్ గౌడ్,వినోద్ రెడ్డి,మధు,జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గన్ని సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్

జగిత్యాల టౌన్, జూలై 28,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయం లో జగిత్యాల జిల్లా ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారీ, కోశాధికారి సిరిసిల్ల వేణు కార్యవర్గాన్ని సన్మానించిన బి ఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజల సమస్యలను ప్రతిపక్ష పార్టీ లు ఎత్తి చూపుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా పత్రికల్లో, మీడియా ద్వారా తెలుపుతున్న మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నాము.. ఎవరికీ భయపడకుండా ఎవరు తప్పు చేసిన అధికార పక్షామైన, ప్రతిపక్షమైన వార్తలు ప్రచురించడం కోరుట్ల నియోజకవర్గం లో ప్రెస్ వారికి దాదాపు అందరికి ఇంటి నివాస స్థలాలు, ఇండ్లు ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు



ఇప్పించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.బి ఆర్ యస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని పేర్కొన్నారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ ప్రజలను, ప్రభుత్వాన్ని వార్తల ద్వారా చైతన్యావంతం చేసేది జర్నలిస్టులు మాత్రమే అని అధికార పార్టీ చేసే తప్పోప్పులను ప్రజలు, ప్రతి పక్ష పార్టీలు లెవెనేత్తే సమస్యలను ఎల్లవేళలా ప్రపంచానికి తెలుసేలా చేరవేస్తున్న జర్నలిస్టులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాము. జర్నలిస్ట్ ల సమస్యల పట్ల బి ఆర్ యస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని, ప్రజాస్వామ్యనికి నాలుగవ స్తంభమైన మీడియా ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా వార్తలు అందజేయడం వల్లనే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అల్లాల ఆనంద్ రావు, వొళ్లెం మల్లేశం,అవారి శివాకేసరి బాబు, గాజుల శ్రీనివాస్, దయాల మల్ల రెడ్డి,సంగెపు మహేష్, తెలు రాజు, ఆయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, నీలి ప్రతాప్,సన్నిత్ రావు,భగవాన్, ముత్తయ్య,సాగి సత్యం రావు, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, వేణుమాధవ్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

**మహిళలు రాజకీయంగా ఎదగాలి**

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

కొడిమ్యాల,జూలై 28,(ప్రజాజ్యోతి):

గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం



విఫలమైందని దీన్ని ఎండగట్టడంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుండి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో సోమవారం ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వారం రోజులలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యమవుతుందని,రాజ్యంగా సవరణ చేసి బీసీ రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదవ షెడ్యూల్ లో పొందుపరిస్తే ఏ కోర్టు కూడా తప్పు పట్టే అవకాశం లేదని అన్నారు.రానున్న రోజుల్లో మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తుందని,ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకొని రాజకీయంగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు.అధికార పార్టీ బెదిరింపులకు భయపడవద్దని పార్టీ క్యాడర్ను కంటికి రెప్పలా కాపాడుకోవడానికి పార్టీ లీగల్ సెల్ అనుక్షణం అప్రమత్తంగా ఉంటుందని నాయకులకు బరోసా నిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు.పార్టీలో చేరిన నాయకులకు సందర్భాన్ని బట్టి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,జెడ్పి మాజీ చైర్మన్ వసంత,పాలు రాజేందర్,మాజీ ప్రజా ప్రతినిధులు పునుగోటి ప్రశాంతి–కృష్ణారావు,నరేందర్ రెడ్డి,పులి వెంకటేష్,నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం పడితే రాకపోకలు బందు

**-వంతెననిర్మించేది ఎప్పుడులి**
**-మా కష్టాలు తీరుతాయా....**
**- అక్క పెల్లి శివారు వాగు గ్రామనికి కల్వర్టు రవాణా కష్టాలు**
**- ఏటా వర్షాకాలంలో తప్పని తిప్పలు**
**- ఇబ్బంది పడుతున్న వాహనదారులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట : జూలై 28 ప్రజా జ్యోతి వంతెన నిర్మాణంలేక మూడు మండలాల ప్రజలు రాకపోకలు సాధించేందుకు ఇబ్బందు లు పడుతున్నారు. మండలంలోని అక్క పెల్లి శివారు లేత మామిండ్ల వాగుపై వంతెన నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. నాలుగేళ్ల క్రితం గ్రామస్తులు వాగు పై వంత నిర్మించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదించారు. దీంతో అధికారులు సర్వేలు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించారు. దీంతో కొంత నిర్మాణం పూర్తవుతుందని ఆశించిన ప్రయాణికులు నిరాశే మిగిలింది. ఎల్లారెడ్డిపేట, కో నరావుపేట, వీర్నపల్లి మండలాల ప్రజలకు ఇ వంతెన నిర్మాణంలో వర్షాకాలంలో ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు తప్పుతాయి. అయితే వంతెన నిర్మాణంలో జాతకం జరుగుతుండడంతో వర్షాకాలంలో ఈ రహదారి గుండా ప్రయాణం చేసే పరిస్థితి లేకపోవడంతో కొనరావుపేట మండలానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి.

తారు రోడ్డు వేసినా...

ఎల్లారెడ్డిపేట నుంచి మరుమడ్లకు వెళ్లే ప్రధాన ఆధారించి అక్క పెల్లి మీదుగా కునరావుపేట మండలం మల్కాపేట వరకు తారు రోడ్డు వేశారు. అటవీ ప్రాంతం గుండా దూర భారం తగ్గించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి రోడ్డు వేసినా నువ్వంటే నా లేకపోవడంతో ఫలితం లేకుండా పోతుంది. లేత మామిండ్ల వాగు దాటితేనే అక్క పెల్లి మీదుగా అటు కొనరావుపేట ఇటు వీర్నపల్లి మండలాలకు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. వంతెన నిర్మించకపోవడంతో బ్రతుకు సీజన్ లో నీరు పారే వాగు పై వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా మారింది.

వానాకాలంలో రాకపోకలు బంద్లి



## ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

లేత మామిండ్ల వాగుపై వంతన నిర్మించడానికి ప్రభుత్వము వెంటనే నిధులను మంజూరు చేయాలి వంతెన లేకపోవడంతో గ్రామంతో పాటు పక్క మండలాల ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాన్ని పాల శ్రీనివాసులు నిరూప ఇంచార్జితం మహేందర్ మంత్రిర్మానికి నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిధులు కేటాయించడం వల్ల రవాణా కష్టాలు తీరుతాయి. బోనాల శ్రీధర్ అక్కపల్లి గ్రామస్తుడు

## ఇబ్బందులు పడుతున్నాం

వావుపై వంతెన లేక వర్షం పడినప్పుడు వాగు దాటి ఎందుకు



ఇబ్బందులు పడుతున్నాం కల్వర్టు గుంతల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి నీరు పోవడం వల్ల ఎక్కడెక్కడ పెద్ద గుంతలు ఉన్నారు ఏర్పడడం లేదు. వాహనాలు రిపేర్లకు వస్తున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకొని వంత నిర్మాణానికి పూర్తి చేసే విధంగా చూడాలి. వరకూటి రాజు అక్క పల్లి



అక్క పెల్లి శివారు లేత మామిళ్ల వాపే వర్షాకాలంలో ప్రయాణం నిలిచిపోతున్నాయి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో వాహనాలను దారిని మళ్ళిస్తారు. ఏటా వర్షాకాలంలో ఈ ప్రాంత ప్రజలకు ఇదే పరిస్థితి. కొనరావుపేట నుంచి వచ్చే వాహనాలను బుగ్గ రాజేశ్వర తండా మీదుగా అల్మాస్పూర్ నుంచి ఎల్లారెడ్డిపేట మండలా కేంద్రానికి చేరే విధంగా చూస్తారు. ఈ దారి గుండా నీటి ప్రవాహంతో పలుసార్లు ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ స్పందించి ఇప్పటికైనా లేత మామిండ్ల వాగుపై వంత నిర్మాణానికి నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపాలని మూడు మండలాల ప్రజలు కోరుతున్నారు.

# జోడు గుర్రాలుగా సంక్షేమం అభివృద్ధి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి**

చొప్పదండి, జూలై 28(ప్రజా జ్యోతి):

సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చొప్పదండి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు. భూపాలపట్నం గ్రామంలో సోమవారం గ్రామ ఇంచార్జ్ పెరుమాండ్ల గంగయ్య



గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు.
కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి డేవిడ్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, తోడేటి విద్యాసాగర్, బండారి అఖిల్, బత్తిని సాగర్, పెరుమాండ్ల రవి, చుప్ప శ్రీనివాస్, ఈర్ల స్వామి, చిలుక సంజీవ్, గోస్కుల కొమురెల్లి, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్షకుర్తి సునీత, జహంగీర్, పెద్ది రాజేందర్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునీల్, మచ్చ రమేష్, రాపెల్లి ఐలయ్య, పెరుక శ్రీనివాస్, కాసు వేణుగోపాల్ రాజు, మారం శ్రీనివాస్ యాదవ్, బండారి రాజేష్, ఇరుకుల్ల సంతోష్, చీకట్ల గంగరాజు, వడ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల, జూలై – 28 ( ప్రజా జ్యోతి):

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను



ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు వచ్చాయి.
రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 48, డీఆర్డీఓకు 28, ఎస్ డీ సీ కి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారి 7, జిల్లా విద్యాధికారికి 6, సెస్, జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున, మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్ డీ ఎస్ ఎల్ ఆర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, ఎస్ సీ కార్పొరేషన్, సీ పీ ఓ కు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలపై కలెక్టర్కు వినతి

కారేపల్లి, జూలై 28, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారి కి ఇరువైపులా అనుసంధాన రోడ్ల వద్ద పైపులు వేసి మురుగు కాలువల నుండి నీరు



సక్రమంగా వెళ్లేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి మండల కేంద్రానికి చెందిన పెందుర్తి సురేందర్ రెడ్డి , ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. సోమవారం కారేపల్లికి వచ్చిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనుసంధాన రోడ్ల వద్ద పైపులు వేయకపోవడం వలన గత మూడు సంవత్సరాల నుండి మురుగు కాలువల ద్వారా నీరు ప్రవహించకపోవడంతో పారిశుద్యం లోపించి దోమల బెడద పెరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్యను మూడు రోజుల్లో పరిష్కరించి తనకు ఫోటోలు పంపించాలని కలెక్టర్ ఎండిఓకి సూచించారు.

## మండలంలోని పారిశుధ్యం పై ఎంపీడీవో కు వినతి

కారేపల్లి, జూలై 28, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పారిశుధ్యం జరగడంలేదని పారిశుద్ధ్య లోపం వలన గ్రామాలలో అంటూ వ్యాధులు వచ్చే



అవకాశం ఉంది, వెంటనే గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సోమవారం సింగరేణి ఎంపీడీవో ఎం రవీంద్ర ప్రసాద్ కు బిజెపి పార్టీ తరఫున వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో గ్రామాలలో పారిశుద్ధ పనులను పరిశీలించి పనులు నిర్వహిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, తురక నారాయణ, మండల ఉపాధ్యక్షులు భూక్య సురేష్, ఈసం భాస్కర్, ఈసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి జూలై28(ప్రజా జ్యోతి): సత్తుపల్లి ట్రాఫిక్ సమస్యలు స్వయంగా శాసనస భ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ఆర్టిసి ఇన్ గేట్ నుండి రింగ్ రోడ్డు




వరకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తానే స్వయంగా పరిశీలించారు. సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారి తో మాట్లాడినారు. మున్సిపల్ కమిషనర్ నరసింహతో ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ కాకుండా తగు చర్యలు, తక్షణ చర్యలు చేపట్టాలని ఆయనకు ఆదేశించారు. వాహనదారులు కూడా మితిమీరి స్పీడ్ వెళ్లకుండా నిదానంగా వెళ్లి ప్రాణాలను కాపాడుకోవాలని తెలియజేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,కమల్ పాషా, జక్కుల ప్రభాకర్,తోట సుజలా రాణి,గొల్లమూడి మధు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,తోట సుజలా రాణి, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు తదితరులు ఉన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యుల ఎన్నిక

ఇల్లందు, జులై 28, ప్రజాజ్యోతి: ఈనెల 26, 27వ తేదీలలో అశ్వరావుపేట నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ







శ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలలో ఇల్లందు నుండి కార్యవర్గ సభ్యులుగా కె. సారయ్య, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, బాస శ్రీనివాస్, యండి. నజీర్ అహ్మద్, బొప్పిశెట్టి సత్యనారాయణ, మహిళా విభాగం నుండి కమటం చంద్రకళ, యువజన విభాగంలో ఉ మాగాని హరీష్ గౌడ్, న్యాయవాదుల విభాగంలో ఎస్. సత్యనారాయణ లను కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు.బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రేరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లబి,జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని



కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం.కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని,తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ,జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ.కే.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కారేపల్లి,జూలై 28, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్





దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ముందుగా కారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. పాఠశాల ప్రాంగణమంతా కలెక్టర్ కలియ తిరుగుతూ పరిసరాలను పరిశీలన చేశారు.స్కూల్ ఆవరణంలో చెత్తాచెదారం, దుర్వాసనతో అపరిశు భ్రత నెలకొనడంతో ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కంప్యూటర్,సైన్స్ ల్యాబ్ లు,పుస్తకాలు,విద్యార్థుల యూనిఫామ్,క్రీడా సామాగ్రి నిల్వ ఉంచే గదులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.తరగతి గదుల్లోకి ప్రవేశించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.విద్యార్థులతో పుస్తకాలలోని పాఠాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనశాలలో కలిసి రుచి,ప్రామాణ్యత పై అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.పదో తరగతి ఉత్తీర్ణ శాతం పెంచడంతోపాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.అదేవిధంగా కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.సొసైటీ ద్వారా రైతులకు అందజేస్తున్న ఎరువులను పరిశీలించారు. ఎరువుల పంపిణీలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని సొసైటీ సీఈవోకు సూచించారు.ఆ తర్వాత కారేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పిహెచ్సి కి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు గ్రామాల్లో అవగాహనలు కల్పించాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.సీజనల్ వ్యాధుల నివారణ పట్ల గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ అనంతుల రమేష్,ఎంపీడీవో ఎమ్. రవీంద్ర ప్రసాద్,మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు,మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్,ఆర్ఐ, ఎస్. నరసింహారావు, ఎస్సై బి. గోపి, మండల వైద్యాధికారి బి.సురేష్,ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఇల్లెందు, జులై 28, ప్రజాజ్యోతి: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో యువత మత్తు



పదార్థాలైనా గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి మత్తు పదార్థాలతోపాటు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని ఇల్లెందు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) తాటిపాముల సురేష్ విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ మూడవ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా ఆద్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ పిల్లలను అమితంగా ప్రేమించే తల్లి తండ్రులను బాధ పెట్టే పనులను విద్యార్థులు చేయవద్దన్నారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా పెద్ద నేరం అవుతుందని సూచించారు. చెడుకు దూరంగా ఉండాలని, చెడు చూడొద్దు, చెడు మాట్లాడొద్దని, చెడు వినవద్దని జాతిపిత మహాత్మాగాంధీ అన్న మాటలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. మత్తు పదార్థాలు విద్యార్థులను యువతను ప్రధానంగా చెడు మార్గంలోకి పైనుంచి వాటిలో సెల్ ఫోన్ ఒకటి అన్నారు. ఈ సెల్ ఫోన్ మనకు ఎంత ఉపయోగపడుతుందో అంతమేరకే వినియోగించుకోవాలని, హద్దు మీరి వినియోగిస్తే ఇబ్బందులు కేసుల పాలు అవుతారని పేర్కొన్నారు. మంచి అంశాన్ని తీసుకోని వ్యాస రచన పోటీలను నిర్వహించిన ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను అభినందించారు. మంచి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం ఇల్లందు సిఐ సురేష్ నూతనంగా బాధ్యతలు చేపట్టినందున ప్రైవేటు



పాఠశాలల యాజమాన్యాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా నాయకులు వెంకటస్వామి, తుమ్మలపల్లి ప్రసాద్, డాక్టర్ టి. సుధాకర్, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, సర్వేశ్వరరావు, దండ రాంచందర్, వి. మహేందర్, ఒంగూరి శ్రీనివాసరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో హైఅలెర్ట్

భద్రాచలం ,జూలై 28,ప్రజాజ్యోతి: భద్రాచలంలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు హైఅలెర్ట్ ప్రకటించారు. సోమవారం సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పట్టణవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

బస్టాండ్ ఏరియా నుంచి మొదలుపెట్టి యూబీ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, చెక్ పోస్ట్ మీదుగా పోలీసులు



నడుచుకుంటూ ప్రాంతాలవారీగా వెళ్లి ప్రతి అంగుళాన్ని పరిశీలించారు.పలు లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ బస చేస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన కూడళ్లలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, భారీ వాహనాలను ఆపి సంబంధిత ధ్రువపత్రాలను, వాహనాలను తనిఖీ చేశారు. జరిమానాలు: రోడ్లపై వాహనాలను నిలిపిన వారికి, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారికి, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి, సంబంధిత ధ్రువపత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. ఈ తనిఖీలలో సీఐ నాగరాజుతో పాటు ఎస్సై శ్యామ్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల మనసు తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి

### రైతుల్లో ఆనందమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి జూలై28 (ప్రజా జ్యోతి): రైతు దేశానికి వెన్నుముకని పెద్దలు ఊరికనే అనలేదు, రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది,దేశం బాగుంటేనే రాష్ట్రాలు బాగుంటాయి భారతదేశం రైతు ఆధారిత దేశంగా కాబట్టి రైతులు సుఖంగా, సంతోషంగా,ఆనందంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూర్ 59 చెరువులకు నీటిని వదిలినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు వేంసూర్ కరువు మండలం గా ఉండి రైతులు ఎంతో ఇబ్బంది పడేవారు అని, వారు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఈ కాలువ ద్వారా 59 చెరువులను నింపడం వలన, ప్రతి ఒక్కరికి సాగునీరుకు ఇబ్బంది ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలకే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతుల మనసు గెలుచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద,రైతులు ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,గోళ్ళ మూడి మధు,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,చల్లారి వెంకటేశ్వరరావు, బేతిని శ్రీనివాసరావు, జల వనరుల శాఖ అధికారులు ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మండల కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం

బూర్గంపహాడ్, జూలై 28 (ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజాసమస్యలపై సీపీఎం సర్వే నిర్వహించగా పాండవులబజార్, అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ సమస్యతో పాటు మంచినీటి సమస్య ఉందని, రేషన్కార్డులు సైతం అర్హులకు అందలేదని తమ దృష్టికి



వచ్చిందని ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలన్నారు. వరదల సమయం కావడంతో ముంపు మండలంగా ఉన్న బూర్గంపహాడ్ లో ముంపు వాసులకు శాశ్వత పరిష్కారం చూపాలని, మెరక ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లు ముంపు బాధితులకు అందించాలన్నారు. వరదల సమయంలో ఈ ప్రాంత ప్రజలు ప్రాణాలరచేత పట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారని, ప్రభుత్వం స్పందించి ముంపు వాసుల సమస్యను తీర్చాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ భూపెల్లి నర్సింహారావు, బోయిన పుల్లయ్య, ఆదెమ్మ, చిట్టెమ్మ, గుమ్మడి నరసమ్మలు పాల్గొన్నారు.

## సహజ సిద్ధమైన ఆరోగ్య పదార్థాల ఉత్పత్తులకు ఉత్తమ కేంద్రం ఎస్ వి ఆగ్రో ప్రొడక్ట్స్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక వీడియోస్ కాలనీ సేంద్రియ రైతు మార్కెట్ యందు ప్రజలకు అవసరమైన సహజ సిద్ధంగా తయారు చేసిన చెక్క గానుగ నూనె




దంపుడు పసుపు, పసుపు కొమ్ములతో తయారు చేసిన కుంకుమ, దంపుడు కారం ఎటువంటి ఎరువులు వాడని పల్లీలు, జొన్నల ఇడ్లీ రవ్వ, గోధుమ రవ్వ, వేయించిన కందిపప్పు, రాగులు, మొక్కజొన్నలు, గానుగ నూనెతో చేసిన అన్ని రకాల పచ్చళ్ళు, కాశ్మీరీ మిర్చి, హిమాలయన్ ఉప్పు, బెల్లం పొడి వంటి అనేక రకాల ఆగ్రో ఉత్పత్తులు ఆరోగ్యానికి ఉపయోగకరమైనవిగా ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా తాళ్లూరి తపస్వి మాట్లాడుతూ తమ స్టాల్ యందు ఎటువంటి లాభాపేక్ష లేకుండా గృహోపకరణాల ఉత్పత్తులను సరసమైన ధరలలో ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడేలా అందించడం సంతోషంగా ఉందని ప్రజలు సందర్శించి వాడటం వలన వారి ఆరోగ్యం అన్ని విధాలా బాగుంటుందని తెలిపారు.

## కాశ్మీర్‌లో భారీ.. ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు–పెట్టినట్లు–తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు– నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు–ప్రాథమికంగా నిర్ధరించారు.

## స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్..

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు– సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు– వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు– ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ–సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు– సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు నిబద్ధతతో పని చేయాలి

### - మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలి

### - మాదకద్రవ్యాల నిర్మూలన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి): విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్ఠమైన చర్యలు ఎక్సైజ్, ఔషధ తనిఖీ, విద్య, వైద్యశాఖలు, అటవీ శాఖ, వ్యవసాయ, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నిర్మూలనకు రైతులు గంజాయి సాగును చేస్తే కఠిన చర్యలు తప్పవని, వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా గంజాయి వినియోగం లేదా విక్రయం వంటి అనుమానాస్పద ఇప్పటివరకు 6 గంజాయి కేసులు నమోదయ్యాయని, 2023 నుంచి ఇప్పటి వరకు 23 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా






తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం పై వార్తలు వస్తున్నాయని, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్ లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యమని చెప్పారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసు, పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి మాదక ద్రవ్యాల రవాణాకు ఆస్కారం లేకుండా అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు.

ముఖ్యంగా విద్యాలయాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలోని కిరాణం, పాన్ డబ్బా, ఇతర షాపుల పై నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని పోలీస్, అబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి సాగు చేసే రైతులపై చట్ట పరంగా కేసులు పెట్టడమే కాకుండా అలాంటి రైతులకు ప్రభుత్వం నుండి అందే ప్రయోజనాలు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. మెడికల్ దుకాణాలలో వైద్యుల ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడానికి వీలు లేదని, అలా అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఎంపి డాక్టర్లు తాహతుకు మించి వైద్యం చేస్తున్నారని, అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు. యువత మత్తు పదార్థాల బారిన పడితే జరిగే దుష్పరిణామాల పై విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇతర ఘటనలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాంటీనార్కటిక్స్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన దిశగా తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సంబంధిత ఎన్ కార్డ్ వాట్సాప్ గ్రూపులో తెలియజేయాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా నిఘా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు రవాణా జరగకుండా అన్ని చెక్‌పోస్టులపై నిఘా పెంచాలన్నారు. డిఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సంవత్సరం గంజాయి నిర్మూలన కోసం జిల్లాలో 63 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి ఇంచార్జి అరవింద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మీ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి): వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు



సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వన మహోత్సవం కార్యక్రమానికి సంబంధించి సాధించాల్సిన లక్ష్యాలపై కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారి అరవింద్ ప్రసాద్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది మన జిల్లాకు 21 లక్షల మొక్కలు నాటడం లక్ష్యమని ఆ లక్ష్యాన్ని 100% సాధించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని కాపాడడం కూడా అందరి బాధ్యత అని గుర్తు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో వారికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల ఆవరణల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని పండగల నిర్వహించాలన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ వారంలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి ఆ తర్వాత మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 41 శాతం లక్ష్యాలను సాధించినట్లు చెప్పారు. ఇంకా వన మహోత్సవం లో భాగంగా మరిన్ని మొక్కలు నాటి లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, అన్ని జిల్లా శాఖల అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను మళ్లీ ప్రారంభించుకోండి

### ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తు నిర్మించుకోండి: అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 28, ప్రజా జ్యోతి: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా పాఠశాల స్థాయిలోనే చదువును స్కూల్ సర్టిఫికెట్లు కలిగి ఉంటాయి అన్నారు. ఓపెన్ విధానంలో కేవలం ఐదు సబ్జెక్టులతో పదోతరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించవచ్చు అనంతరం 01 ఆగస్టు 2025 నుండి 28 ఆగస్టు 2025 వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పదోతరగతికి రూ.100, ఇంటర్మీడియట్‌కు



మానివేసినవారికి లేదా పదోతరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొనసాగించలేకపోయినవారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తెలిపారు ,సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానంలో చేరినవారు తమ ఉపాధి మార్గాలను వదులుకోకుండా ఖాళీ సమయాల్లో పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తూ, పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రామాణికమైన విద్యార్హతను పొందవచ్చు అని తెలిపారు. రెగ్యులర్ పాఠశాలలలో చదివినవారి సర్టిఫికెట్లతో సమానమైన గుర్తింపు ఓపెన్ అన్నారు, ఇంటర్మీడియట్‌ను ఒకే సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశం ఉంటుందన్నారు, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఓపెన్ స్కూల్ కేంద్రాల ద్వారా ఉచితంగా అందజేస్తారు అని తెలియజేశారు. ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు 2025 ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండినవారు పదోతరగతికి అర్హులు కాగా, 15 సంవత్సరాలు వయస్సు నిండినవారు, పదోతరగతి ఉత్తీర్ణులైనవారు ఇంటర్మీడియట్‌కు అర్హులు. వయస్సు ధృవీకరణ పత్రంగా టి.సి., రేషన్ కార్డు లేదా సంబంధిత అధికారులిచ్చిన పుట్టినతేదీ ధృవీకరణ పత్రం సరిపోతుంది అని తెలిపారు . అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులు 31 జూలై 2025 లోపు స్వీకరించబడతాయి అన్నారు. రూ.200గా రిజిస్ట్రేషన్ రుసుము నిర్దేశించబడింది. ఆసక్తి గలవారు మరిన్ని వివరాలకు %ఉఉఉ.్వశ్రీఉఅ-స్తుఉుశీజూవఅం.ష్ట్రశీశ్రీ.శీతీస్త్ర% వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావును సెల్ నెంబర్ 8008403522 లో సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,మద్దినేని పాపారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల 12 గేట్లు ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 7.795 టిఎంసిలుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 9.657 టిఎంసిలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి ఐదు కేంద్రాలలో కొనసాగుతోంది.



## మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో



బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967